రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త



## అభివృద్ధికి నోచుకోని కొడంగల్

-ఎంఐఎం తాలూకా అధ్యక్షులు ఎస్కే.గుల్షన్

**కొడంగల్, జూన్ 20, (ప్రభాతవార్త):**

కొడంగల్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన రేవంత్‌రెడ్డి సిఎంగా బాధ్యతలు చేపట్టడంతో కొడంగల్ రూపురేఖలు మారుతాయని భావించిన ప్రజలకు అభివృద్ధి మాత్రం కాగితాలకే పరిమితమైందని ఎంఐఎంపార్టీ తాలూకా అధ్యక్షులు ఎస్కే.గుల్షన్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతోమాట్లాడుతూ కోట్లాదిరూపాయలు అభివృద్ధికి మంజూరు చేస్తున్నామంటున్న ప్రభుత్వంచేసిన అభివృద్ధి ఎక్కడా కనిపించడం లేదన్నారు. కొడంగల్ అంబేద్కర్, వినాయక చౌరస్తాలను విస్తరిస్తామని అంబేద్కర్ చౌరస్తాలో విస్తరణచేపట్టకుండా నామమాత్రపు పనులతో అధికారులు చేతులు దులుపుకున్నారని ఆరోపించారు.అదే విధంగా కొడంగల్‌లో శిథిలావస్థకు చేరిన షాదీఖానా నూతనంగా నిర్మిస్తామని నిధులు మంజూరైనట్లు ప్రొసీడింగ్‌తో చేతులు దులుపుకున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా సిఎం రేవంత్‌రెడ్డి కొడంగల్‌పై ప్రత్యేక చొరవతో సిరిసిల్ల, గజ్వేల్ తరహాలో అభివృద్ధిని చేపట్టి చిత్తశుద్ధిని చాటుకోవాలన్నారు.

## బ్యాటరీ పరిశ్రమలో కార్మికుడి దుర్మరణం

-వెల్డింగ్ చేస్తూ ప్రమాదవశాత్తు దుర్మరణం
-చూడడానికి కూడా రాని పరిశ్రమ యాజమాన్యం

**రంగారెడ్డి జిల్లా, జూన్ 20, (ప్రభాతవార్త):**

ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని చిల్కమర్రి గ్రామ సమీపంలో గల ఓ బ్యాటరీ పరిశ్రమలో ఓ కార్మికుడు ప్రమాదవశాత్తు మరణించాడు. శంషాబాద్ మండలం ఊటుపల్లి గ్రామానికి చెందిన అల్వాల్ రెడ్డి (51) ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని ఓ బ్యాటరీ పరిశ్రమలో పనిచేస్తున్నాడు. శుక్రవారం పై భాగంలో వెల్డింగ్ చేస్తూ ప్రమాదవశాత్తు కిందపడి దుర్మరణం పాలయ్యాడు. మొదట తీవ్రంగా గాయపడిన అతడిని షాద్‌నగర్ పట్టణంలోని వివో ప్రైవేటు ఆసుపత్రికి పరిశ్రమ సిబ్బంది తీసుకురాగా అక్కడ చికిత్స అందేలోపు అతను మరణించాడు. ఈసమాచారం తెలుసుకున్న కార్మికసంఘం నాయకుడు పినపాక ప్రభాకర్ మరణించిన అల్వాల్‌రెడ్డి మృతదేహాన్ని పరిశీలించారు. కార్మికుడి కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు

-స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్



కార్యక్రమంలో మాట్లాడుతున్న స్పీకర్ ప్రసాద్‌కుమార్

**మర్పల్లి, మోమిన్‌పేట్, జూన్ 20, (ప్రభాతవార్త):**

ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకం పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తామని అసెంబ్లీ స్పీకర్ వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. శుక్రవారం మర్పల్లి, మోమిన్‌పేట్ మండలంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు మంజూరుపత్రాలు, కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మర్పల్లి మండలానికి 700 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు జరిగాయని అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తామని ఆయన తెలిపారు. ప్లాట్ ఉన్నవారికి మొదటి ప్రాధాన్యత ఇచ్చి ప్లాట్లు లేనివారికి స్థలము కేటాయిస్తూ ఇళ్లు మంజూరు ఇస్తాం అని ఆయన పేర్కొన్నారు. నాపరాయి ఇల్లు ఉన్న ప్రతి ఒక్కరికి స్లాబులు వేసుకొనేవిధంగా కృషిచేస్తామన్నారు. హామీ ఇవ్వని సంక్షేమపథకాలు కూడా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమలుచేస్తున్నారని అన్నారు. ఈసమావేశంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ కొండల్‌రెడ్డి, మార్కెట్‌కమిటీ చైర్మన్ మహేందర్‌రెడ్డి సీనియర్‌నాయకులు కృష్ణారెడ్డి, శంకరయ్య గౌడ్, రాములుయాదవ్, సుభాష్‌యాదవ్, జిల్లా పార్టీ అధ్యక్షులు సురేష్‌యాదవ్, జిల్లాపార్టీ అధ్యక్షులు రవీందర్, రామేశ్వర్, నాగేష్, ఖలీల్ మార్కెట్ ఉపాధ్యక్షులు మల్లేష్‌యదవ్, అధికారులు మండల ప్రత్యేక అధికారి మురళికృష్ణా, తహసీల్దార్ పురుషోత్తం, ఎంపిడిఓ రాజామల్లయ్య, పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భూములు కోల్పోతున్న రైతులకు న్యాయంచేయాలి

-జిల్లా కలెక్టర్‌కు నారాయణరెడ్డికి, రెవెన్యూ మంత్రికి వినతిపత్రం
-చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, టిపిసిసి రాష్ట్ర నాయకులు శాబాద్‌దర్శన్



కలెక్టర్‌కు నారాయణరెడ్డికి, రెవెన్యూ మంత్రికి వినతిపత్రం సమర్పిస్తున్న నాయకులు

**చేవెళ్ల, జూన్ 20, (ప్రభాతవార్త):**

ఎన్కేపల్లిగ్రామంలో భూములు కోల్పోతున్న పేద రైతులకు సరైన న్యాయం జరిగితీరాల్సిందేనని, గోశాలకు ప్రభుత్వం కేటాయించిన భూముల్లో 70ఏళ్ళుగా సాగుచేస్తున్న రైతులకు ఎకరానికి వేయిగజాల స్థలం కేటాయిస్తేనే నిరుపేద రైతులకు న్యాయం జరుగుతుందని, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మున్సిపాలిటీలోని సర్వేనెం 180లో ఉన్న 99.14 ఎకరాల భూములను గతంలో కాంగ్రెస్‌ప్రభుత్వం ఇచ్చినభూములు. ఈభూములను ఎన్కేపల్లి గ్రామంలో ఉన్న దళితులు, ఎస్సి, ఎస్టి, బిసిలు డెబ్బై ఏళ్లుగా సాగుచేస్తూ జీవనం సాగిస్తున్నారు. ప్రభుత్వం ఆరుమాసాల క్రితం రైతులు ఎన్నో ఏళ్ళుగా సాగుచేస్తున్న భూమిని గోశాలకు కేటాయించడం పట్ల రైతులు ఆందోళన చెందుతున్నారు. అధికారుల ఆంక్షల మేరకు భూములు దున్నుతున్న రైతులను అదుపులోకి తీసుకుంటున్నారు. దిక్కుతోచని పరిస్థితిలో రైతులు రెవెన్యూ అధికారి ఆర్డివో, ఎమ్మార్వోతో జరిపిన చర్చలు ఫలించలేదు. ఏప్రయోజనం లేకపోవడంతో రైతులు చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య దృష్టికి తీసుకెళ్లారు. గతంలోనే పేదల భూములను గోశాలకు కేటాయించొద్దని ఎమ్మెల్యే, కలెక్టర్, ఆర్డివోలకు ఫోన్‌ద్వారా మాట్లాడారు, అయినా ప్రభుత్వం నిర్ణయం మేము ఏమీచేయలేమని అనడంతో నేరుగా, రైతులను కలిసి వారితో చర్చలు జరిపిన ఎమ్మెల్యే, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డిని రైతులతో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఆయన సంబంధిత మంత్రితో కూడా కలిసి రైతుల సమస్యలను వివరించారు. ఈసందర్భంగా కలెక్టర్‌తో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్కేపల్లి రెవెన్యూలో సర్వే నెం 180లో భూమిని సాగుచేస్తున్న రైతులకు సరైన న్యాయం చేయాలని, రైతులు గోశాల కోసం కోల్పోతున్న భూములకుగాను నష్టపరిహారంగా ఎకరాకు వేయిగజాల స్థలం కేటాయించాలని, ఎమ్మెల్యే యాదయ్య, ఎన్కేపల్లి రైతుల పక్షాన జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన రైతులతో మాట్లాడి రైతులందరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర నాయకులు శాబాద్ దర్శన్, మాజి జెడ్పిటిసి కాలే శ్రీకాంత్, రంగారెడ్డి జిల్లా ఫిషర్‌మెన్ చైర్మన్ నారాయణపురం మహేందర్‌ముదిరాజ్, మాజీ శ్రీరాంనగర్ ఎంపిటిసి రాంరెడ్డి, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెలాఖరులోపు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల గ్రౌండింగ్

-మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి



అధికారులతో మాట్లాడుతున్న జిల్లాకలెక్టర్ మనుచౌదరి, పాల్గొన్న అదనపుకలెక్టర్ రాధికగుప్తా

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 20, (ప్రభాతవార్త):**

ఈ నెలాఖరులోపు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన గ్రౌండింగ్ పనులు చేపట్టాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ ఛాంబర్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల విషయంపై గృహనిర్మాణ సంస్థ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మనుచౌదరి మాట్లాడుతూ ఇప్పటి వరకు జిల్లాకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పదిరోజుల్లోగా వందశాతం గ్రౌండింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాకు 1409 ఇళ్లు మంజూరు కాగా అందులో 516 ఇళ్ల గ్రౌండింగ్ ఇప్పటివరకు జరిగినట్లు, ఇంకా 900 ఇళ్లు గ్రౌండింగ్ కావాల్సి ఉందని జిల్లా గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ రమణమూర్తి కలెక్టర్‌కు వివరించగా, కలెక్టర్ స్పందిస్తూ గ్రౌండింగ్‌కు మిగిలిన 900 ఇళ్లను 8 మంది ఎఈలు ఒక్కొక్కరికి 125 ఇళ్ల చొప్పున బాధ్యత ఇచ్చి ఇంటింటికి తిరిగి వచ్చే వారంలోగా గ్రౌండింగ్ జరిపేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే జిల్లాలోని గ్రామీణప్రాంతాలలో ఉన్న స్థానికకోటాకు సంబంధించి వెయ్యి 2బిహెచ్‌కె ఇళను కూడ ఎల్-2 జాబితాలో ఉన్నవారికి కేటాయించాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా డబ్బులు లేక ఇందిరమ్మ ఇళ్ల బేస్మెంట్ నిర్మాణం చేయలేకపోతున్న వారికి మహిళా సంఘాలలో చేర్పించి వారికి లక్షరూపాయల రుణాలు మంజూరు చేయించటం ద్వారా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేసుకునేలా కూడా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మనుచౌదరి గృహ నిర్మాణ సంస్థ అధికారులు, లబ్దిదారులు, ఇంజనీర్లకు సూచించారు. ఈసమావేశంలో అదనపు కలెక్టర్ రాధికగుప్తా, జిల్లా హౌజింగ్ టి.డి.రమణమూర్తి, డిఇఇలు, ఎఇఇలు, ఇంజనీర్లు పాల్గొన్నారు.

# రైతుభరోసా అందక ఆందోళనలో జిల్లా రైతాంగం

-కలెక్టర్‌ను కలిసిన జిల్లా రైతుసమాఖ్య నాయకులు
-మూడుచింతలపల్లి మినహా మిగతా మండలాలకు అందని రైతుభరోసా..?



కలెక్టర్ మనుచౌదరిని కలిసి వినతిపత్రం అందిస్తున్న ఎం.సంజీవరెడ్డి, పలువురు రైతునాయకుల దృశ్యం

**మేడ్చల్‌జిల్లా ప్రతినిధి, జూన్ 20, (ప్రభాతవార్త):**

జిల్లాలో ఓఆర్‌ఆర్‌తో కలిపి ఉన్న వివిధ మండలాల రైతులకు రైతుభరోసా అందటం లేదని, జిల్లాలో కేవలం మూడుచింతలపల్లి మండలంలోని కొందరి రైతులకు మాత్రమే రైతుభరోసా వస్తున్నట్లు, మిగతా మండలాల రైతులకు రైతుభరోసా రావటం లేదని ఇది ఎంత వరకు సబబు అని జిల్లా రైతుసంఘం నాయకులు, పలువురురైతులు ఆందోళన వ్యక్తం చేశారు. మేడ్చల్ జిల్లా రైతు సమాఖ్య అధ్యక్షులు ముద్దం సంజీవరెడ్డి ఆధ్వర్యంలో వివిధ మండలాలకు చెందిన జిల్లా రైతుసమాఖ్య నాయకులు, రైతులు కలిసి మేడ్చల్ జిల్లాకలెక్టర్ మిక్కిలినేని మను చౌదరిని కలిసి రైతుభరోసా రావటం లేదని, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి జిల్లాలోని అన్ని మండలాల రైతులకు రైతుభరోసా అందించేలా చూడాలని కలెక్టర్‌ను కలిసి కోరారు. ఈ నెల 16వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా సిఎం రేవంత్‌రెడ్డి రైతులందరికి రైతుభరోసా వస్తుందని ఏమీ ఆందోళన చెందాల్సిన అవసరంలేదని చెప్పారని అయితే మేడ్చల్ జిల్లా రైతులకు మాత్రం ఒక మండలం తప్ప మిగతా మండలాల రైతులకు రైతుభరోసా రావటం లేదని జిల్లా రైతుసమాఖ్య నాయకులు పేర్కొన్నారు. ఔటర్‌రింగురోడ్డు ఉన్న మండలాలతో పాటు ఓఆర్‌ఆర్ లోపలి మండలాల వారికి కూడ రైతుభరోసా అందటం లేదన్నారు. జిల్లాలోని రైతులందరికి అందించేలా ప్రభుత్వం స్పందించాలన్నారు. తెలంగాణలోని రైతులందరికీ రైతుభరోసా ఇస్తూ కేవలం మేడ్చల్ జిల్లా ఓఆర్‌ఆర్ కలిసి ఉన్న మండలాల రైతులకు రైతుభరోసా ఇవ్వకపోవటం ఎంతవరకు సబబు అని జిల్లా రైతుసమాఖ్య అధ్యక్షులు ముద్దం సంజీవరెడ్డి ఆందోళన వ్యక్తంచేశారు. పంటల సాగుకు పెట్టుబడికి రైతుభరోసా పథకం కింద ఇచ్చే ఆర్థిక సహాయం అందకపోవటంతో రైతులు ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లటం జరిగిందని, ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తానని చెప్పినట్లు ఆయన వివరించారు. ఏది ఏమైనా జిల్లాలోని రైతులందరికీ ఎలాంటి నిబంధనలు లేకుండా రైతుభరోసా అందేలా చూడాలని పలువురు రైతులు కోరారు. జిల్లా రైతు సమాఖ్యవారికి మేడ్చల్‌ఎఎంసిచైర్మన్ బి.నర్సింలు యాదవ్, పలువురు కాంగ్రెస్, బిజెపి నాయకులు కూడ మద్దతు తెలిపి ప్రభుత్వదృష్టికి తీసుకు వెళతామని అన్నారు. దీనిలో జిల్లా రైతుసమాఖ్య కమిటీ కార్యవర్గం పలువురు పాల్గొన్నారు.

# రైతుభరోసాతో అన్నదాతకు ఆదరువు

-జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

**వికారాబాద్, జూన్ 20, (ప్రభాతవార్త):**

రైతుల ఖాతాలలో వానాకాలం పంట పెట్టుబడి నిధులు జమకావడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని, రైతుభరోసాతో అన్నదాతకు ఆదరువు ప్రభుత్వం కల్పించిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ అన్నారు. వ్యవసాయాన్ని పండుగలా మారుస్తూ, రైతులకు బాసటగా నిలవాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న రైతుభరోసా పథకం వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన వికారాబాద్ జిల్లాలోని అందరు రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తోందని తెలిపారు. వానాకాలం సీజన్‌కు సంబంధించి పంట పెట్టుబడి సాయం కింద జిల్లాలో 3,18,462మంది రైతులకు గా ను రూ.384.4 కోట్ల నిధులు రావాల్సి ఉండగా శుక్రవారం వరకు 2,48,031మంది రైతులకు రూ.264 కోట్లు నేరుగా వారి బ్యాంకు ఖాతాలలో జమ చేస్తోందని అన్నారు. రైతుల బ్యాంకు ఖాతా వివరాల ు వ్యవసాయ విస్తరణ అధికారులు ఇప్పటికే రైతుభరోసా పోర్టల్‌లో నమోదు చేశారని అన్నారు. శుక్రవారం సాయంత్రం వరకు జిల్లాలోని రైతుల ఖాతాలలో రూ.264.కోట్ల నిధులు ఇప్పటికే జమ అయ్యాయని కలెక్టర్ వివరించారు. పెట్టుబడిసాయం ప్రారంభించి శుక్రవారం వరకు వ్యవసాయభూమి కలిగిన జిల్లాలోని రైతులఖాతాలలోఎకరాకు పంట పెట్టుబడి సాయం నిధుల ు ప్రభుత్వం వారిఖాతాలలో జమచేసిందని తెలిపారు. శుక్రవారంవరకు ఐదు ఎకరాలవరకు సాగుభూమి ఉన్న రైతులఖాతాలలో నిధులు జమచేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు. పెట్టుబడిభారం తగ్గించి, వ్యవసాయ ఉత్పాదకత ను పెంపొందించేందుకు రైతుభరోసా ఉపయుక్తంగా నిలుస్తుందని కలెక్టర్ అన్నారు.

# ప్రభుత్వభూములను ఆక్రమణల నుంచి కాపాడాలి

-మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 20, (ప్రభాతవార్త):**

జిల్లాలోని ప్రభుత్వ భూములను గుర్తించి ఆక్రమణల నుంచి కాపాడాలని, అవసరమైన తగుచర్యలు తీసుకో వాలని తహసీల్దార్లను మేడ్చల్ జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి ఆదేశించారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని విసి హాల్‌లో జిల్లా అదనపుకలెక్టర్ విజ యేందర్‌రెడ్డితోకలిసి తహసీల్దార్లతో కలెక్టర్ సమీక్షిం చారు. ఈసందర్భంగా కలెక్టర్ మనుచౌదరి జిల్లాలోని మండలాలవారీగా భూసమస్యలపై వివరంగా తహసీ ల్దార్లను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ భూముల భూ వివాదం, ఆక్రమణలకు గురైన సమస్యలపై కోర్టులో ఉన్నకేసులు ప్రస్తుతం ఏస్థితిలో ఉన్నాయన్న విషయంపై వివరంగా విచారించారు. ఒక్కొక్క కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను తహసీల్దార్లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. భూసమస్యల పరిష్కారానికి అవసరమైన సలహాలను, సూచనలు అధికారులకు కలెక్టర్ అందించారు. ఈకార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, జిల్లా లా ఆఫీసర్ చంద్రావతి, మల్కాజ్‌గిరి ఆర్డీఓ శ్యాంప్రకాశ్, తహసీల్దార్లు, పాల్గొన్నారు.



తహసీల్దార్లతో మాట్లాడుతున్న కలెక్టర్ మనుచౌదరి పాల్గొన్న అదనపుకలెక్టర్ విజయేందర్‌రెడ్డి, ఆర్డీఓలు

# కరుణించని 'నైరుతి' !

-పొడి దిక్కులో విత్తనాలు నాటుతున్న రైతన్నలు



పొడినేలలో విత్తనాలు నాటుతున్న కూలీలు

**రంగారెడ్డి అర్బన్, జూన్ 20, (ప్రభాతవార్త):**

ముందస్తుగా వర్షాలుకురిశాయన్న ఆనందం రైతులకు కొద్ది రోజులు కూడా మిగల్లేదు. వ్యవసాయ పనులు ప్రారంభించే సమయానికి నైరుతి రుతుపవనాలు ముఖంచాటేయగా వరుణిడి కరుణకోసం ఆకాశంవైపు ఎదురుచూడటం ఆనవాయితీగా మారింది. గత నెలాఖరులో జిల్లా అంతటా వర్షాలు కురువగా రైతులు సంతోషంగా దుక్కులు దున్ని సేద్యానికి సిద్ధమయ్యారు. కొన్నిచోట్ల పత్తి విత్తనాలు కూడా నాటినా, ఆ తర్వాత అనుకున్నస్థాయిలో వర్షాలులేక అన్నదాతల్లో ఆందోళన మొదలైంది. ఈపాటికే దాదాపు లక్షల ఎకరాలల్లో పత్తి విత్తనాలునాటల్సి ఉండగా వేలఎకరాలలో కొద్దిమందిమాత్రమే విత్తనాలు విత్తుకున్నారు. వరినాట్లు ఆశాజనకంగా నమోదు కాలేదు.

**మే చివర్లోనే వర్షాలు...**

ఈ ఏడాది మే మూడో వారంలోనే నైరుతి రుతుపవనాల ప్రవేశం, ఉపరితల ఆవర్తనం ప్రభావంతో వర్షాలు కురిశాయి. ఈవర్షాల ఆధారంగా రైతులు దుక్కులుదున్నగా.. చాలామంది పత్తి విత్తనాలు విత్తారు. మృగశిర కార్తె ప్రారంభం తర్వాత వర్షాలు జోరందుకోవాల్సి ఉండగా, అడపాదడపా మబ్బులు కమ్మడం తప్ప వర్షం జాడలేదు. ఇదే పరిస్థితి మరిన్ని రోజులు ఉంటే పత్తివిత్తనాలు భూమిలోనే కలిసిపోయే అవకాశ ముందనే భయంతో రైతన్నలు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నారు.

**గతం కంటే పెరిగిన సాగు...**

జిల్లాలో పంట సాగును ఇప్పటికే అధికారులు అంచనాలు నిర్ణయించారు. 3,58,089ఎకరాల విస్తీరణంలో సాగు చేస్తున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. గత వానాకాలం సీజన్‌లో 3,46,925విస్తీర్ణంలో సాగుచేసినట్లు వెల్లడించారు. అయితే గతసాగుతో పోలిస్తే ఈసీజన్‌లో 12వేల ఎకరాలు పెరిగిందని అధికారులు అంచనా వేస్తున్నారు.

**బోర్లు, బావులే దిక్కు...**

ఇప్పటివరకు మోస్తరు వర్షం తప్ప పంటలకు సరిపడా వర్షాలు కురవలేదు. దీంతో పంటలసాగు అంతంతమాత్రంగానే ఉంది. మరోవైపు వరినాట్లు పోయాక పత్తి విత్తనాలు విత్తారు. ఈనేపథ్యంలో పత్తి మొలకలు కాపాడుకునేందుకు రైతులు నానా అవస్థలు పడుతున్నారు. వర్షం కురవక బోర్లు, బావులపై ఆధారపడవలసిన పరిస్థితి నెలకొనడంతో రైతులు ఆదిశగా దృష్టి సాధించారు.

# బిసి రిజర్వేషన్లు పెంచాకే స్థానికసంస్థల ఎన్నికలు

**దౌల్తాబాద్, జూన్ 20, (ప్రభాతవార్త):**

బిసి రిజర్వేషన్లు పెంచాకే స్థానికసంస్థల ఎన్నికలు నిర్వహించాలని బిసి సంఘం కొడంగల్ నియోజకవర్గ నాయకులు మన్నె బస్వరాజ్‌యాదవ్ అన్నారు. ఈసందర్భంగా వారు ఒక ప్రకటనలో మాట్లాడుతూ, బిసిలకు చట్టబద్ధతతో కూడిన 42 శాతం రిజర్వేషన్లు కల్పించాకే స్థానికసంస్థల ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్రప్రభుత్వాన్నికోరారు. రిజర్వేషన్లు పెంచకుండా ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వం ఆలోచిస్తే, బిసిసంఘం తరపున రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బిసిలకు సానుకూలంగానే వ్యవహరిస్తున్నారని, ఇచ్చిన హామీ ప్రకారం తగున్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు.

## భూభారతితోనే భూసమస్యలు పరిష్కారం

-తహసీల్దార్ శ్రీనివాస్



భూభారతి సదస్సులో మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీనివాస్

**కోట్‌పల్లి, జూన్ 20, (ప్రభాతవార్త):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులతోనే భూసమస్యలు శాశ్వత పరిష్కారం చేసుకోవచ్చని తహసీల్దార్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం కోట్‌పల్లి మండలపరిధిలోని ఎన్నారం గ్రామంలో భూభారతి రెవెన్యూసదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు భూ సమస్యలు లేకుండా తమ హక్కులను రిజిస్టరు చేసుకునే అవకాశం ఈచట్టం కల్పిస్తుందన్నారు. ఈ సదస్సులో తహసీల్దార్ స్థాయిలో పరిష్కరించే సమస్యలను దరఖాస్తులు చేసుకున్నట్లు అయితే వాటిని పెండింగ్ లేకుండా వెంటనే పరిష్కరించడం జరుగుతుందన్నారు. గ్రామంలో 21మంది రైతులు భూభారతి రెవెన్యూసదస్సులో దరఖాస్తు చేసుకోవడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఆర్ఐ భాగ్యలక్ష్మి, తహసీల్దార్ సిబ్బంది జగ్గదీష్, సంతోష్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు శ్రీనివాస్‌ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల బస్సులపై ప్రత్యేక నిఘా ఉంచాలి

-జిల్లా ఎస్పి కె.నారాయణరెడ్డి




స్కూల్ బస్సులను తనిఖీ చేస్తున్న పోలీసులు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 20, (ప్రభాతవార్త):**

జిల్లాలో పాఠశాలలు తిరిగి తెరుచుకున్న నేపథ్యంలో, విద్యార్థుల రవాణాకు ఉపయోగించే పాఠశాల బస్సులు, వ్యాన్లపై ప్రత్యేక నిఘా ఉంచాలని జిల్లా ఎస్పి కె.నారాయణరెడ్డి తెలిపారు. శుక్రవారం టెలీకాన్ఫరెన్స్‌లో జిల్లాలోని పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్పి మాట్లాడుతూ, పాఠశాలల యాజమాన్యాలు తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలు పాటించాలని సూచించారు. ముఖ్యంగా, విద్యార్థులను తీసుకెళ్లే వాహనాలకు గుర్తింపు పొందిన డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న వ్యక్తులనే డ్రైవర్లుగా నియమించాలని స్పష్టంచేశారు. రవాణాకు ఉపయోగించే వాహనాలు తప్పనిసరిగా ఫిట్‌నెస్ కలిగి ఉండాలని ఆదేశించారు. కాలంచెల్లిన, ఫిట్‌నెస్‌లేని వాహనాలు విద్యార్థుల రవాణాకు ఉపయోగించరాదని హెచ్చరించారు. వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు సక్రమంగా ఉండాలని సూచించారు. పత్రాలు లేని వాహనాలను సంబంధిత అధికారులతో కలసి తక్షణమే సీజ్ చేయాలని ఆదేశించారు. డ్రైవర్ల పూర్తి వివరాలు, వారి చిరునామా, ఫోన్ నంబర్లు, పోలీస్ వెరిఫికేషన్ నివేదికలు పాఠశాల యాజమాన్యం వద్ద తప్పనిసరిగా ఉంచుకోవాలని తెలిపారు. డ్రైవర్ల ప్రవర్తనపై నిరంతరం నిఘా ఉంచాలని, డ్రంక్ అండ్ డ్రైవ్‌పై నిఘా ఉంచాలని తెలిపారు. వాహనాల సీటింగ్ సామర్థ్యానికి మించి విద్యార్థులను ఎక్కించకూడదని, ఇది ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని గుర్తుచేశారు. పాఠశాల వాహనాలు నిర్ణీత వేగ పరిమితిని మించకుండా చూసుకోవాలని, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాఠశాల పరిసరాలు, రద్దీ ప్రాంతాల్లో వేగ పరిమితిని తప్పనిసరిగా పాటించాలని, పాఠశాల యాజమాన్యాలు వాహనాల్లో సిసికెమెరాలు, స్పీడ్ గవర్నర్‌లు ఏర్పాటు చేయాలని, అగ్నిమాపక పరికరాలు, ప్రథమచికిత్స కిట్ అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రతి వాహనంలో తప్పనిసరిగా మహిళా సహాయకులు, కేర్‌టేకర్ ఉండాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో సంప్రతించడానికి హెల్ప్‌లైన్ నంబర్లు వాహనం వెలుపల స్పష్టంగా ప్రదర్శించాలని తెలిపారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పాఠశాల బస్సులు, వ్యాన్లను అకస్మికంగా ఆర్‌టిఏ అధికారులతో కలసి తనిఖీ చేయాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై మోటారు వాహనాల చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పి ఆదేశించారు. ఏమైనా నిబంధనల ఉల్లంఘనలు గమనిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100కు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు.

## నేడు మున్సిపల్‌లో అభివృద్ధి పనులకు భూమిపూజ

**కొడంగల్, జూన్ 20, (ప్రభాతవార్త):**

కొడంగల్ పురపాలక పరిధిలోని పలుకాలనీల్లో సిసి రోడ్లు, మురుగు కాల్వలు, మున్సిపల్ స్వాగతతోరణం(ఆర్చి)ల నిర్మాణాలకు సంబంధించి రూ.300కోట్ల నిధులను ప్రభుత్వం విడుదలచేసింది. ఈపనులకు సంబంధించి శనివారం మధ్యాహ్నం 1గంటకు పట్టణంలోని వినాయక చౌరస్తాలో భూమిపూజ నిర్వహించడం జరుగుతుందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నందారం ప్రశాంత్ తెలిపారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఎనుముల తిరుపతిరెడ్డి, వివిధ శాఖల అధికారులు తదితరులు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.

## 'ఏకాపద్మ స్మారక పురస్కారాల ప్రదానోత్సవ' సభ



పురస్కారాలు ప్రదానం చేసిన దృశ్యం

**చిక్కడపల్లి, జూన్ 20 ప్రభాతవార్త:** 'ఏకాపద్మ స్మారక పురస్కారాల ప్రదానోత్సవ' సభ శుక్రవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో కిరణ్ సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షుడు లంకా వెంకటసుబ్రహ్మణ్యం, కార్యదర్శి భాను ఆధ్వర్యంలో జరిగింది. అవంతి డిగ్రీ పీజీ కళాశాల డైరెక్టర్ డాక్టర్ దంతుర్తి వెంకటరావు అధ్యక్షతన జరిగిన సభకు అతిథులుగా నేటినిజం పత్రిక ఎడిటర్ బైసా దేవదాస్, ఆచార్య చాణక్య ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వి.రుద్రవీణ బాలసుబ్రహ్మణ్యంలు హాజరై ఈ పురస్కారాన్ని ప్రముఖ హృద్రోగ వైద్యనిపుణులు ముదావత్ కిషన్‌కు అందించి గౌరవించారు. కార్యక్రమంలో సాహితికిరణం మేనేజర్ పొత్తూరి జయలక్ష్మి, పద్మా ఆప్టికల్స్ అధినేత ఏకా నాగరాజు రామ్మోహనరావు, ఏకా వేంకట ధర్మసంవర్ధని తదితరులు పాల్గొన్నారు.

### దళితులకు, మాలలకు రేవంత్ సర్కార్ సముచిత స్థానం

**చిక్కడపల్లి, జూన్ 20 ప్రభాతవార్త:** రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి నాయకత్వంలో దళితులకు, మాలలకు మంత్రివర్గంలో సముచిత స్థానం లభించిందని దళిత హక్కుల రక్షణ సంఘం వ్యవస్థాపక అధ్యక్షురాలు బి మంగ, తెలంగాణ మాల మహానాడు సాధన సమితి అధ్యక్షుడు ఎన్ మల్లేష్ అన్నారు. శుక్రవారం రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రిగా బాధ్యతలను స్వీకరించిన గడ్డం వివేక్ వెంకటస్వామిని కలిసి సత్కరించారు. కార్యక్రమంలలో సంఘం ప్రతినిధులు రమేశ్, లక్ష్మణ్, నాగేల్లి కృష్ణ, ఉత్తం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అర్హులైన వారికి అందేలా కృషి చేయాలని సంఘం బాధ్యులకు మంత్రి సూచించారు.

## రైతు భరోసా గడువును పెంచాలి : సాయిబాబా



సమావేశంలో మాట్లాడుతున్న సాయిబాబా

**ముషీరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన రైతు భరోసా గడువును పెంచాలని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా డిమాండ్ చేశారు. శుక్రవారం టీడీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతు భరోసా పథకానికి తక్కువ గడువు ఇవ్వటం, దరఖాస్తు చేసుకోవటానికి గడువు తక్కువగా ఉండటంతో అనేక మంది రైతులు దరఖాస్తు చేసుకోలేక పోయారని అన్నారు. దరఖాస్తు గడువు పెంచి, అర్హులైన రైతులందరికీ పెట్టుబడి సాయం అందే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. మూడు రోజుల క్రితం పథకాన్ని ప్రకటించి, దరఖాస్తులో సంబంధిత పత్రాలు సరిగా లేవనే వంకతో అనేక మంది రైతులను అనర్హులుగా తిరస్కరించటం విచారకరమని అన్నారు. దరఖాస్తుకు సంబంధించిన పత్రాలు సమకూర్చుకోవటానికి సమయం పడుతుందని, ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవటానికి సర్వర్ సమస్యలు కూడా తలెత్తుతూ ఉంటాయి కాబట్టి, సమస్యలను దృష్టిలో పెట్టుకుని, మరో వారం రోజులు గడువు పెంచాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్‌గౌడ్, ఎస్.ప్రకాష్, కిరణ్, భానుప్రకాష్ పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులోకి రానున్న వైభవ్‌నగర్ పార్కు

### ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్



పార్కును సందర్శించిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** వైభవ్‌నగర్ పార్కు త్వరలో ప్రజలకు అందుబాటులోకి రానున్నదని అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తెలిపారు. శుక్రవారం స్థానిక కార్పోరేటర్ పద్మా వెంకట్‌రెడ్డితో కలిసి ఆయన పార్కును సందర్శించి, అక్కడ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్కు పనులు ఇప్పటికే తుది దశలో ఉన్నాయని, కొద్ది రోజుల్లో ప్రారంభానికి సిద్ధమవుతుందని స్పష్టం చేశారు. మిగిలిన పనులను కూడా వేగవంతం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఏయి మనీషా, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవి, డివిజన్ అధ్యక్షులు చంద్ర మోహన్, కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

### నకిలీ ఐడీ కార్డులతో నలుగురు వ్యక్తుల చొరబాటు

**కంటోన్మెంట్, జూన్ 20 ప్రభాతవార్త:** ఆర్మీ కళాశాల నకిలీ ఐడీ కార్డులతో సికింద్రాబాద్ ఏఓసి సెంటర్, ఆర్మీ రహస్య ప్రాంతాల్లో నలుగురు వ్యక్తులు చొరబడి ఫోటోలు, విడి యోలు తీసుకోవడంతో ఆర్మీ అధికారులు వారిని అధుపు లోకి తీసుకొని తిరుమలగిరి పోలీసులకు అప్పగించారు. ఇన్‌స్పెక్టర్ నాగయ్య తెలిపిన వవిరాల ప్రకారం ఆర్మీ రహ స్య ప్రాంతంలో ఫోటోలు, విడియోలు తీస్తుండగా అక్కడే విధులు నిర్వహిస్తున్న సెక్యురిటీ అధికారి వారిని ప్రశ్నించ గా సరైన సమాదానంచెప్పలేదు. ఆర్మీ ప్రాంతంలో కీలక సమాచారంపై ఫోటోలు, విడియోలు తీససుకోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం అయ్యావి. దీంతో ఎయిర్‌ఫోర్స్ ఇంటలీజెంట్స్ అధికారులు వారిని పట్టుకొని వివిధ కోణాల్లో విచారించి తిరుమలగిరి పోలీసులకు అప్పగించారు. లెఫ్టినెంట్ కల్నల్ ఫిర్యాదు మేరకు తిరుమలగిరి పోలీస్‌స్టేషన్‌లో రాఖేశ్ కుమార్, అశీష్‌కుమార్, అలియా అఫ్రి,నగ్మ బా నులను పోలీసులకు అప్పగిం చారు.జాతీయ భద్రతా అంశంకు సంబంధించిన కోణంలో వారిపై 329, 319,340 ఐపిసీ సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

### భార్య మరణించిందనే బాధతో భర్త ఆత్మహత్య

**ముషీరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** రెండు నెలల క్రితం భార్య చనిపోవటంతో డిప్రెషన్‌కు లోనై, భర్త ఆత్మహత్యకు పాల్పడిన ఘటన దోమలగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జ్యోతి నగర్‌లో నివసించే కే. యాదగిరి (62) సివిల్ సప్లై ఆఫీసులో అకౌంటెంట్‌గా పనిచేసి, గత సంవత్సరం డిసెంబర్‌లో రిటైర్ అయ్యారు. రెండు నెలల క్రితం యాదగిరి భార్య మరణించటంతో మానసికంగా కృంగి పోతున్న యాదగిరిని, అతని కుమారుడు దినేష్ తండ్రిని హాస్పటల్‌కు తీసుకువెళ్లి చూపించి, మందులు వాడుతున్నారు. ఈ క్రమంలో గురువారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో యాదగిరి సీలింగ్ రాడ్‌కు ఉరి వేసుకున్నారు. ఇది గమనించిన దినేష్ భయంతో పెద్దగా అరవటంతో స్థానికులు వచ్చి, యాదగిరిని క్రిందకు దింపగా అప్పటికే మృతి చెందాడు. తల్లి మరణంతోనే డిప్రెషన్‌కు లోనై తన తండ్రి ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చునని భావిస్తున్నామని దినేష్ పేర్కొన్నాడు. దినేష్ ఇచ్చిన ఫిర్యాదు మే రకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## మరమ్మతులపై ప్రజలకు ముందస్తు సమాచారం ఇవ్వండి

### -విద్యుత్ అధికారులకు సిఎండీ ముషారఫ్ ఫరూఖీ ఆదేశం

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** విద్యుత్ మరమ్మతుల సమాచారం వినియోగదారులకు ఒక రోజు ముందుగా ఖచ్చితంగా అందించే విధంగా చర్యలు తీసుకోవాలంటూ దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణి సంస్థ చైర్మన్ ముషారఫ్ ఫరూఖీ విద్యుత్ అధికారులను ఆదేశించారు. విద్యుత్ నెట్‌వర్క్ నిర్వహణ, మరమ్మతుల కోసం సరఫరా నిలిపివేస్తున్నట్టు వినియోగదారునికి ముందస్తుగా తప్పనిసరిగా తెలియజేయాలని అలా చేయకపోవడం వల్ల వినియోగదారులు అసౌకర్యానికి గురవుతున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. శుక్రవారం ఉదయం ఉన్నత అధికారులతో నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్ లో విద్యుత్ మరమ్మతుల సమాచారం వినియోగదారులకు చెర వేసే అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలంటూ సూచించారు. వర్ష కాలంలో వినియోగదారులకు నాణ్యమైన నిరంతర విద్యుత్ అందించడంలో భాగంగా విద్యుత్ మరమ్మతులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ఈసమాచారం ఆయా ప్రాంతాల్లోని ప్రతి వినియోగదారుడికి చెర వేసేలా పత్రికా ప్రకటనలు, వినియోగదారుల మొబైల్ ఫోన్లకు రూపంలో సమాచారం అందించాలని సూచించారు. ప్రధానంగా బస్తీలు, కాలనీలలో ఆటో/బైక్ ల ద్వారా సిబ్బంది తో టామ్‌టామ్ (మైక్ లో ప్రకటన) నిర్వహించాలన్నారు. గేటెడ్ కమ్యూనిటీస్, కాలనీ సంక్షేమ సంఘాలు, అపార్ట్మెంట్ అసోసియేషన్ సభ్యులతో రూపొందించిన ప్రత్యేక వాట్సాప్ గ్రూపుల్లో సైతం మరమ్మతుల సమాచారాన్ని షేర్ చేయాలని సూచించారు. చీఫ్ ఇంజినీర్లు, సూపెరింటెండింగ్ ఇంజినీర్లు తమ తమ పరిధిలో నిర్వహిస్తున్న మరమ్మతు పనుల షెడ్యూల్ ను పరిశీలించడంతో పాటు తనిఖీ చేయాలన్నారు. సిబ్బంది విధి నిర్వహణలో తప్పనిసరిగా స్వీయ భద్రతా చర్యలు పాటించేలా చూడాలి. షెడ్యూల్ ప్రకారమే పనులు పూర్తి చేయాలని, షెడ్యూల్ సమయ పాలనను తూచా తప్పకుండ పాటించాలన్నారు.

## కార్మిక శాఖ కమిషనర్ కార్యాలయం ముందు బిఎంఎస్ ధర్నా



ఆర్టీసిక్రాస్‌రోడ్స్ కార్మిక శాఖ కమిషనర్ కార్యాలయం ముందు బిఎంఎస్ ధర్నా నిర్వహించిన దృశ్యం

**చిక్కడపల్లి, జూన్ 20 ప్రభాతవార్త:** తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఆర్టీసిక్రాస్‌రోడ్స్ కార్మిక శాఖ కమిషనర్ కార్యాలయం ముందు బిఎంఎస్ అనుబంధ ఐఐటి బాసర హౌజ్‌కీపింగ్ కార్మికులు పెద్దఎత్తున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించిన నిరసన వ్యక్తం చేశారు. బిఎంఎస్ ఆలిండియా వర్కింగ్ కమిటీ సభ్యులు కె.వి.రాధాకృష్ణ, రాష్ట్ర బిఎంఎస్ వర్కింగ్ కమిటీ సభ్యులు వెంకటేశం, ఎ.శంకర్, మైగ్రేట్ లేబర్ యూనియన్ అధ్యక్షుడు రంగారావు, హైదరాబాద్ నగర బిఎంఎస్ అధ్యక్షుడు టి.కృష్ణ, బిఎంఎస్ సీనియర్ నాయకులు సామా బాల్‌రెడ్డి, బాసర ఐఐటి సంఘం ప్రతినిధులు అజయ్, రాములు పాల్గొన్నారు. కె.వి.రాధాకృష్ణ మాట్లాడుతూ ఏప్రిల్ 11న కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ సమక్షంలో కార్మికులు, కాంట్రాక్ట్, ఐఐఐటి అధికారుల సమక్షంలో చర్చల ఫలితంగా సమస్యలన్నీ పరిష్కరిస్తామని లిఖిత పూర్వకంగా ఇచ్చిన హామీ నేటికి నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు నెలలు గడుస్తున్నా పరిష్కారం కాకపోవడంతో చివరగా నిరసన తెలపడం జరిగిందన్నారు. నాలుగు సంవత్సరాలుగా పెరిగిన జీతాలు ఇవ్వలేదని, వెంటనే ఇవ్వాలని, రెండు నెలల కింద చర్చల అనంతరం హామీ ఇచ్చిన విధంగా వెంటనే అమలు చేయాలని, అలాగే డైలీ లేబర్ 25 మందికి అదిలాబాద్ జిల్లా కలెక్టర్ జారీ చేసిన విధంగా జీవో 71 ప్రకారం ఇస్తామని చెప్పి నేటికి అంగీకరించలేదని, వెంటనే అమలు చేయాలని, ఇఎస్ఐ, పిఎఫ్‌కు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని, పే స్లిప్పులను నాలుగు సంవత్సరాలవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాలను కార్మిక శాఖ ఉన్నతాధికారులకు అందించారు.

## గొందళి సమాజ్ సంఘంను బిసి జాబితాలో చేర్చండి

### -బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్‌కు వినతి పత్రం అందజేసిన ఏక్నాథ్ దున్గే

**కెపిహెచ్బి కాలనీ, జూన్ 20, ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్ర గొందళి సమాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏక్ నాథ్ దున్గే వారి సంఘం సభ్యులు గొందలి సంఘం కళాకారులతో ఖైరతాబాద్‌లోని బీసీ కమిషన్ కార్యాలయంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి చైర్మన్ గోపిశెట్టి నిరంజన్‌ను గొందళి సమాజ్ సంఘంను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి బీసీ జాబితాలో చేర్చాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏక్ నాథ్ మాట్లాడుతూ గొందళి సమజ్ సంఘం పడుతున్న ఇబ్బందులను బీసీ కమిషన్ ముందు గొందళి సంఘం కళాకారులతో వివరంగా ఆటపాటలతో చూపించిన గొందళి సమాజ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏక్నాద్ దున్గే ఇప్పుడిప్పుడే తమ పిల్లలుపై చదువులు చదువుతున్నారని అన్నారు. పిల్లల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం గొందళి సమాజ సంఘంను బీసీ జాబితాలో చేర్చడం వల్ల వారికి క్యాస్ట్ సర్టిఫికెట్లు, కులం సంఘం, భవనాలు తదితర సర్టిఫికెట్లు ప్రభుత్వ నుండి అందుతాయని రాష్ట్ర ప్రభుత్వం తమ విన్నపమును దృష్టిలో పెట్టుకొని తమ కులమును బీసీ జాబితాలో చేర్చాలని ప్రభుత్వానికి విన్నవించారు. బీసీ జాబితాలో తమ కులం లేకపోవడంతో తమ పిల్లలు, తాము చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చాలా ఏళ్లుగా తమ గోడు వెల్లబోసుకుంటున్నామని గత ప్రభుత్వంలో సైతం వినతి పత్రాలు అందజేసిన ఎలాంటి స్పందన లేకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా తమ సంఘమును బీసీ జాబితాలో చేర్చి తమ సమస్యలు పరిష్కరించాలన్నారు. ఇందుకు స్పందించిన బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ సమస్యను రాష్ట్ర ప్రభుత్వాన్ని దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గొందళి సమజ్ సంఘం సభ్యులు, కళాకారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలను కాపాడేందుకు ప్రజలు సహకరించాలి : ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ



**అఫ్జల్‌గంజ్, జూన్ 20ప్రభాతవార్త:** రాబోయే బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని ప్రజలు, నిర్వాహకులుశాంతి భద్రతలను కాపాడేందుకుగాను పోలీసులకు సహకరించాలని కామాటిపురా ఇన్‌స్పెక్టర్ రామకృష్ణకోరారు. ఈ సందర్భంగా స్వామి వివేకనంద నగర్ మాదిగ అభ్యుధయ సంఘం అధ్యక్షులు ఎంపి సదానంద్, జాయింట్ సెక్రటరీ మాగి ప్రభాకర్, పి.మహేందర్‌లు ఇన్‌స్పెక్టర్ రామకృష్ణను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా శాలువ కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ కులమతాలకు అతీతకంగా ప్రజలు ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. జూలై 1వతేదిన అమ్మవారి ఉత్సవాలు, 6వ తేది గొల్కొండ కోటకు కనకదుర్గమ్మ దేవాలయం నుంచి ఎంపి భీష్మాఆధ్వర్యంలో అమ్మవారి శోభయాత్ర నిర్వహించడం జరుగుతుందని సంఘం అధ్యక్షులు సదానంద్ సిఐకివిన్నవించారు. అంతేకాకుండా జూలై 20,21వ తేదిన అమ్మవారి బోనాల జాతర ఎస్.వి.నగర్ కనక దుర్గమ్మ అమ్మవారి దేవాలయంలో జరుగుతుందని విన్నవించారు.

### పంచాయతీ నిధుల దుర్వినియోగం కేసులో మాజీ సర్పంచ్ సునీతా అరెస్టు

**నార్సింగి, జూన్ 20 ప్రభాతవార్త :** గండిపేట మండలం పుప్పాలగూడ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సునీతా రాజ్ కుమార్‌ను పంచాయతీ నిధుల దుర్వినియోగం కేసులో శుక్రవారం నార్సింగి పోలీసులు అరెస్టు చేశారు. ఆమెపై సర్పంచ్‌గా చేసిన సమయంలో పంచాయతీకి చెందిన రూ.2,02,30,885ను దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలున్నాయి. డిపిఒ ఫిర్యాదు మేరకు, హైదరాబాద్ గ్రామ పంచాయతీ ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు దుర్వినియోగమైన మొత్తంలో రూ.23,68,618ను తిరిగి చెల్లించినా, పబ్లిక్ సర్వెంట్‌గా ఉంటూ నమ్మకద్రోహం, మోసానికి పాల్పడడం వలన తెలంగాణ లోకాయుక్త ఆదేశాల మేరకు క్రైమ్ నెంబర్ 853/2025లో 409,420 కింద క్రిమినల్ కేసులు నమోదు చేశారు. అధికారుల విచారణలో నివేదికలు, చలాన్లు, బాధితురాలి లిఖిత పత్రాలు వంటి ఆధారాలు లభించాయి. పోలీసులు మాజీ సర్పంచ్ సునీతను అరెస్టు చేసి న్యాస్థానంలో హాజరుపరిచారు. ఈ కేసులో ఇతురుల పాత్రపై కూడా విచారణ కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు.

## కట్టమైసమ్మ దేవాలయంలో వార్షిక మహోత్సవాలు



శ్రీకట్టమైసమ్మ అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న ఆలయ ధర్మకర్త ఉరిటి వెంకట్రావు దంపతులు

**శేరిలింగంపల్లి, జూన్ 20 ప్రభాతవార్త** శేరిలింగంపల్లి నియోజక వర్గంలోని చందానగర్ పీజేఆర్ స్టేడియం సమీపంలో కొలువుదీరిన శ్రీశ్రీశ్రీ కట్టమైసమ్మ అమ్మవారి దేవాలయంలో అమ్మవారి 11 వ వార్షిక మహోత్సవాలు ఘనంగా జరిగాయి. ఆలయ ధర్మకర్త, చైర్మన్ ఉరిటి వెంకట్రావు, వసుంధర దేవి సతీసమేతంగా అమ్మవారికి కుంకుమార్చనలు, యజ్ఞయాగాది క్రతువులు నిర్వహించారు. ఉదయం నుంచే అమ్మవారికి పంచామృత అభిషేకం, గణపతిపూజ, పుణ్యాహవచనం, నవగ్రహ మండపారాధన, చండీ హావనము, కుంకుమార్చనలు జరిపారు. స్థానిక పుర ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, యువజన సంఘాల నాయకులు, ఆయా కాలనీ వాసులు హజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త, చైర్మన్ ఉరిటి వెంకట్రావు మాట్లాడుతూ.. పదకొండు ఏళ్ల నుంచి శ్రీకట్టమైసమ్మ అమ్మవారి దేవాలయంలో పూజా కార్యక్రమాలను నిర్వహించటం జరుగుతుందని, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని పూజలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా అమ్మవారి దేవాలయంలో పూజా కార్యక్రమాల అనంతరం తీర్థప్రసాదాలు, అన్నదాన సమారాధన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షులు బండి సత్తయ్య ముదిరాజ్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### హిందూ శ్మశాన వాటిలో సిసి రోడ్డు పనులు ప్రారంభం



నల్లవాగు శ్మశాన వాటికలో సిసి రోడ్డు పనులను ప్రారంభిస్తున్న చాంద్రాయణగుట్ట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బోయ నాగేష్

**చార్మినార్, జూన్ 20 ప్రభాతవార్త :** పాతబస్తీ చాంద్రాయణగుట్ట నల్లవాగు హిందూ శ్మశాన వాటికలో ఐదు లక్షల, యాభై వేల రూపాయల నిధులతో ఏర్పాటు చేస్తున్న సిసి రోడ్డు పనులను శుక్రవారం చాంద్రాయణగుట్ట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బోయ నాగేష్ కాంగ్రెస్ ఓబిసి సెల్ నగర ఉపాధ్యక్షులు కాశమోని శ్యామ్ రావు ముదిరాజ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఫెరోజ్, సాయినాథ్, సాయిలు, ప్రదీప్, ధనరాజ్, జయమ్మలు పాల్గొన్నారు.

## ప్రాజెక్టులకు అనుమతులు ఇచ్చిన తర్వాతనే పరిశీలించాలి

### - బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ



ప్రసంగిస్తున్న తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ

**హైదరాబాద్ జూన్ 20 ప్రభాతవార్త:** ఆంధ్ర అన్ని ప్రాజెక్టులకు అనుమతులు ఇచ్చిన తర్వాతనే అనుమతులను పరిశీలించాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. శుక్రవారం కాచిగూడలోని అభినందన గ్రాండ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పరివాహక ప్రాంత సహజ న్యాయ హక్కులు పరిరక్షి ంచడంతో పాటు. విభజన చట్టం ప్రకారం, గత శతాబ్దంగా కోల్పోయిన నీటి అవకాశాలు, భౌగోళిక ప్రాంతాలకు పరిహారంగా జాతీయ హోదా ప్రాజెక్టు ఇవ్వాలని డిమాండ్ చేసారు. అదే విధంగా పోలవరం 2500 టిఎంసిల కేటాయింపు కారణంగా కోల్పోతున్న గోదావరి నీటికి పరిహారంగా అంగీకరించిన విధంగా ట్రిబునల్ తీర్పు ప్రకారం కృష్ణ ద్వారా నిష్పత్తి ప్రకారం 112 టీఎంసీలు సాగర్ ద్వారా అదనంగా రావలసిన 48 టీఎంసీల తెలంగాణ కేటాయింపులు ప్రాసెస్ పూర్తయిన తర్వాతనే కేటాయింపులు జరపాలని డిమాండ్ చేసారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రెండు రోజుల క్రితం తన ప్రసంగంలో గోదావరిపై 1000, కృష్ణ పై 500 టీఎంసీల కేటాయింపు తర్వాత మిగతా దంతా మీరు తీసుకోపోవచ్చనే వ్యాఖ్యలపై తీవ్ర అభ్యంతరం తెలియజేస్తూ ఆయన వైఖరి పై తీవ్ర అనుమానాలు వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజలు అన్ని విషయాలపై సమగ్ర అవగాహనకు ప్రయత్నించనంతవరకు పాలకులు రాజీ పడటాలు, దోపిడీలకు గురికావడం జరుగుతూనే ఉంటుందని ఆయన విజ్ఞప్తి చేశారు. తెలంగాణ అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకొని గత శతాబ్దం నుండి ఉపయోగపడాల్సిన గోదావరి, కృష్ణ నదులకు అడుగడుగునా అడ్డుకుంటున్న ఆంధ్ర పాలకులు గతంలోని 1956 కు ముందే అన్ని అనుమతులు, కేటాయింపులు వచ్చిన 9 ప్రాజెక్టులను ఆనాడే రద్దు చేయించిన మోసం అనుభవంతో ఇప్పుడు కూడా కొనసాగిస్తామంటే కుదరదని ఆయన హెచ్చరించారు. సమైక్య రాష్ట్రంలో, ప్రత్యేక రాష్ట్రంలో తెలంగాణ ప్రాజెక్టులు, నీటి పూర్తి వినియోగం లేకుండా చేసి ఈరోజు వరకు ప్రత్యక్షంగా, పరోక్షంగా అడ్డుకొని సముద్రంలోకి పోయే నీళ్లనే తీసుకుంటామనే మరో మోసపూరిత ప్రచారాన్ని తిప్పి కొట్టాల్సిన సమయం అని ఆయన పేర్కొన్నారు. దక్షిణ గంగగా పేరు ఉన్న ఈ గంగను మాయ చేసి గోదావరిగా విజయవంతంగా మాయ చేసి ఆనవాళ్లను సైతం రూపుమాపిన మాయగల మాటలపై ప్రజలంతా అప్రమత్తం కావాల్సిందేనని ఆయన సూచించారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, కోలా జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

## తొలి తెలుగు జాతీయ కవి గరిమెళ్ల సత్యనారాయణ

### -హాస్య అవధాని శంకర నారాయణ



ప్రసంగిస్తున్న హాస్య3 అవధాని శంకర నారాయణ

**చిక్కడపల్లి, జూన్ 20 ప్రభాతవార్త:** 'మా కొద్దీ తెల్లదొర తనమూ ఓ దేవా గీతం' తో నాటి బ్రిటిష్ ప్రభుత్వం ను గడగడలాడించిన గరిమెళ్ళ సత్యనారాయణ తొలి తెలుగు జాతీయ కవి అని ప్రముఖ జర్నలిస్ట్ హాస్య అవధాని శంకర నారాయణ అన్నారు. శుక్రవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభ లోని కళా సుబ్బారావు కళా వేదిక పై గాన సభ నిర్వాహణలో జరుగుతున్న ఎందరో మహానుభావులు కార్యక్రమ పరంపర లో భాగంగా గరిమెళ్ళ సత్యనారాయణ యాది లో పేరిట సంస్మరణ సమావేశం అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన శంకర నారాయణ పాల్గొని మాట్లాడుతూ గరిమెళ్ళ సత్యనారాయణ శ్రీకాకుళం లోని కుగ్రామం లో పుట్టి తన గీతలు ద్వారా ప్రసిద్ధి పొందారని అన్నారు. నాటి పాలకులకు గరిమెళ్ళ రచించిన దేశభక్తి గీతల వల్ల తమ పై ప్రజలు తిరుగుబాటు చేస్తారన్న భయం కలిగి ఆయనకు జైలు శిక్ష వేశారని వివరించారు. పాటల వల్ల జైలుకు వెళ్లిన తొలి కవి గరిమెళ్ళ అని అన్నారు. గాంధీ కోరిక మేర దళితులపై వివక్షతకు వ్యతిరేకంగా పాటలు రాసి పాడి ప్రచారం చేసారన్నారు. జానపద త్యాగయ్యగా పేరు గడించిన గరిమెళ్ళ చివరి రోజుల్లో జర్నలిస్ట్ వృత్తిని ఎంచుకుని నిజాయితీ నిబద్ధత తో పని చేస్తూ నిరుపేద గా మరణించటం బాధాకరం అని శంకర నారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. గాన సభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి అధ్యక్షత వహించిన వేదిక పై వంశీ రామరాజు. కథక్ కళాక్షేత్ర అధినేత నిర్వాహకుడు కథక్ అంజిబాబు, మూర్తి తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు అండగా నిలవాలి : ఎమ్మెల్యే శ్రీగణేష్



మోండా మార్కెట్ ప్రభుత్వ పాఠశాలలో నోట్ పుస్తకాలు వంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శ్రీగణష్, కాంగ్రెస్ నాయకురాలు వైష్ణవి యాదవ్

**అడ్డగుట్ట, జూన్ 20 ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించేందుకు వారికి తగిన సహాయ సహకారాలు అందించేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్. శ్రీగణేష్ పిలుపునిచ్చారు. మోండా డివిజన్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు చిర్రబోయిన వైష్ణవి యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం మార్కెట్ వీధిలోని పరోప కారిణి బాలికల హై స్కూల్‌లో ఏర్పాటు చేససిన ఉచిత నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో శ్రీగణేష్ పాల్గొని అందజేశారు. నోటు పుస్తకాల పంపిణీకి సహకరిస్తున్న వైష్ణవి యాదవ్‌ను ఆదర్శంగా తీసుకొని మరి కొందరు ముందుకు వచ్చి ప్రజా సేవలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొట్టు రాజు, నాగేశ్‌యాదవ్, శేఖర్ ముదిరాజ్, ఎస్.వెంకటేశ్, మురళీ ముదిరాజ్‌లు పాల్గొన్నారు.

### పాతబస్తీలో మొహర్రంకు అన్ని ఏర్పాట్లు చేయాలి



జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్‌కు వినతి పత్రం అందజేస్తున్న సీనియర్ బిజెపి మైనార్టీ నాయకులు మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ

**చార్మినార్, జూన్ 20 ప్రభాతవార్త :** హైదరాబాద్ పాతనగరంలో మొహర్రం పండుగ సందర్భంగా ఎటువంటి ఇబ్బందులు కలగకుండ అన్ని ఏర్పాట్లు చేయాలని కోరుతూ మాజీ బిజెపి మైనార్టీ అధికార ప్రతినిధి మీర్ ఫిరాసత్ అలీ బక్రీ శుక్రవారం జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్‌కు వినతి పత్రం అందజేశారు. జూలై నెల 6వ తేదీన మొహర్రం పండుగ జరగనున్నందున పాతనగరంలోని అలావా బిబి డబీర్ పురతో పాటు అషూర్‌ఖానాలు వద్ద తాత్కాలికంగా షెడ్లు, రహదారులు, వీధి దీపాలు, మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయటంతో పాటు పారిశుద్ధ్య పనులు సక్రమంగా జరిగేలా తగు చర్యలు తీసుకోవాలని మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి లెటర్ ప్యాడ్‌తో కూడిన వినతి పత్రం ద్వారా జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్‌ను అందజేసిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొహర్రం సందర్భంగా పాతబస్తీలో ఇబ్బందులు లేకుండ ఉండేలా వాటర్ వర్క్స్, విద్యుత్, పోలీస్ విభాగాలకు చెందిన అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతి పత్రాలు అందజేయటం జరిగిందని తెలిపారు.

### నార్సింగిలో డ్రైఫ్రైడేను నిర్వహించిన మున్సిపల్ సిబ్బంది



నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో పూల తొట్టీలలోని పాత నీటిని తొలగిస్తున్న దృశ్యం

**నార్సింగి, జూన్ 20 ప్రభాతవార్త :** నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో "డ్రైఫ్రైడే" కార్యక్రమాన్ని మున్సిపల్ సిబ్బంది నిర్వహించారు. వంద రోజుల ప్రణాలికలో భాగంగా ఈ కార్యక్రమాన్ని జరిపినట్లు సిబ్బంది వివరించారు. ఈ సందర్భంగా కమీషనర్ కృష్ణమోహన్‌రెడ్డి మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైందని, ప్రజలందరూ పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. వరదనీరు, చెత్త నిలువ ఉంటే దోమలు, ఈగలు వృద్ధి చెంది అంటు వ్యాధులను వ్యాపింపచేస్తాయన్నారు. ఈ దోమలు ఎక్కువగా పూల తొట్టెలు, పాత టైర్లు, డ్రమ్ములు, రేకులు, వాడకుండా పెట్టిన కుండలలో ఉత్పత్తి అవుతాయని, అలాంటివి మన ఇంట్లో ఉంటే శుభ్రం చేసి పెట్టాలన్నారు. ఇళ్లు, ఇంటి పరిసరాలు, రోడ్లను శుభ్రంగా ఉంచుకోవాలని, ఇంటిలోని చెత్తను రోడ్లపై వేయవద్దని సూచించారు. ప్రతీ రోజు ఇళ్ల ముందుకు వచ్చే ఆటోల్లోనే చెత్తను వేసి పరిశుభ్రతను ప్రజలంతా కాపాడాలని కమీషనర్ కృష్ణమోహన్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఆశా వర్కర్లు, వార్డు అధికారులు, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

### మహిళలు సాధికారిత దిశగా పయనించాలి

#### -జనశిక్షణ సంస్థాన్ డైరెక్టర్ రామ్మోహన్

**శేరిలింగంపల్లి, జూన్ 20 ప్రభాతవార్త.** మహిళలు ఆర్థిక స్వావలంభన, సాధికారిత దిశగా పయనించాలని జనశిక్షణ సంస్థాన్ డైరెక్టర్ రామ్మోహన్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజక వర్గం పరిధిలోని తారానగర్ మహిళా భవన్‌లో జనశిక్షణ సంస్థాన్ రంగారెడ్డిజిల్లా ఆధ్వర్యంలో 40 మందిబ్యాచ్ మహిళలకు ఉచితంగా టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని సంస్థ డైరెక్టర్ రామ్మోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలు స్వయం కృషితో ఆర్థికంగా నిలదొక్కుకోవాలని సూచించారు. దైనందిన జీవితంలో కుటుంబానికి ఆధారంగా మహిళలు ఎంతగానో కష్టించి పనిచేస్తున్నారని, మహిళలు వృత్తి విద్యాకోర్సులలో శిక్షణపొంది స్వయం ఉపాది పొందాలన్నారు. జనశిక్షణ సంస్థాన్ ద్వారా ఎందరో మహిళలకు వృత్తి విద్యాకోర్సులల్లో శిక్షణ ఇవ్వడం, వారి కాళ్ళపై వారు నిలబడే విధంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ స్వప్న, వార్డు మెంబర్ కవిత, ట్రైనింగ్ ఇన్‌స్ట్రక్టర్ విజయలక్ష్మి, మహిళలు పాల్గొన్నారు.

## మాదిగల హక్కుల పరిరక్షణ మందకృష్ణతోనే సాధ్యం : సురేందర్



మందకృష్ణమాదిగను సత్కరిస్తున్న భెల్ ఎస్‌సీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జి.సురేందర్, దేవేంద్రప్రసాద్ తదితరులు

**శేరిలింగంపల్లి, జూన్ 20 ప్రభాతవార్త** మాదిగల హక్కుల పరిరక్షణ యంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణమాదిగతోనే సాధ్యమవుతుందని తెలంగాణ షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం భెల్ అధ్యక్షులు జి.సురేందర్ అన్నారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు మందకృష్ణమాదిగ ప్రతిష్టాత్మక పద్మశ్రీ అవార్డును పొందిన సందర్భంగా ఆయన నివాసంలో భెల్ షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం సభ్యులు సురేందర్, తెలంగాణ రాష్ట్ర మాదిగ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు దేవేంద్రప్రసాద్‌తో కలిసి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ రంగ సంస్థలలో ఉన్న మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఉద్యోగస్తుల సమస్యలను మందకృష్ణ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ.. మాదిగల ఆత్మగౌరవ ప్రతీకగా నిలిచిన మంద కృష్ణమాదిగ ప్రతిష్టాత్మకమైన కేంద్రప్రభుత్వ పద్మశ్రీ అవార్డును అందుకోవడం గర్వకారణమన్నారు. రాష్ట్రంలోని మాదిగల హక్కుల పరిరక్షణకు మంద కృష్ణ మాదిగ దిశనిర్ధేశమే శిరోధార్యమన్నారు. కార్యక్ర మంలో భెల్ షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

### నూతన ఈఓకు సన్మానం



బల్కంపేట ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానం ఈఓను సన్మానించిన మాజీ పాలక మండలి సభ్యులు

**సంజీవరెడ్డి నగ్, జూన్ 20 ప్రభాతవార్త:** బల్కంపేట ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానం నూతన ఈఓగా పదవి బాధ్యతలు చేపట్టిన మహేందర్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిససి శాలువాతో సన్మానించిన మాజీ పాలక మండలి సభ్యులు ముచ్చెర్ల అంజనేయులు యాదవ్, సంతోష్, కూతురు నర్సింహా, గౌతమ్‌రెడ్డి, పుష్పలతలు పాల్గొని జూన్ 1న జరిగే అమ్మవారి కళ్యాణోత్సవం గురించి చర్చించుకున్నారు.

## విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలి



పుస్తకాలు,యూనిఫాంలను అందజేస్తున్న మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్వేత రాజు

**కీసర, జూన్20,ప్రభాతవార్త:** విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలని మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈగ శ్వేత రాజు ముదిరాజు అన్నారు.శుక్రవారం అహ్మద్‌గూడ రాజీవ్‌గృకల్ప కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలోవిద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు,నోటు పుస్తకాలు, యూనిఫాంలను అందజేశారు.ఈ సందర్బంగా ఆమే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలకు అధిక నిధులు కేటాయించడం జరుగుతుందని అన్నారు.బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న బోజనం పెట్టడం జరుగుతుందని తెలిపారు.ఈ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### కాలనీ సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తా



కాలనీలో పర్యటించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోల క్రిష్ణ యాదవ్

**కీసర, జూన్20,ప్రభాతవార్త:** చీర్యాల డబుల్‌బెడ్ రూం ఇండ్ల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కోల క్రిష్ణ యాదవ్ అన్నారు.శుక్రవారం డబుల్ బెడ్ రూం ఇండ్ల కాలనీలో ఆయన పర్యటించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,రోడ్ల సమస్యలు ఉన్నాయని మున్సిపల్ కమీషనర్‌తో మాట్లాడి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని అన్నారు.ట్రాన్స్ కో ఏఈతో మాట్లాడి కరెంటు సమస్యను తీరుస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో చీర్యాల మాజీ సర్పంచ్ తుంగ ధర్మేందర్,మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వేణు,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుమన్‌రెడ్డి,మాజీ వార్డు సభ్యులు శంకర్‌గౌడ్ పాల్గొన్నారు.

### భూభారతి ధరఖాస్తులపై అధికారుల విచారణ



అంకుశాపూర్‌లో విచారణ జరుపుతున్న నాయబ్ తహశీల్దార్ రాజేందర్

**ఘట్‌కేసర్, జూన్ 20, ప్రభాతవార్త:** రెవెన్యూ సదస్సుల ద్వారా అందిన రైతుల ధరఖాస్తులపై విచారణ జరిపి సమస్యలు పరిష క్రిస్తామని నాయబ్ తహశీల్దార్ టి.రాజేందర్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ అంకుశాపూర్‌లో శుక్రవారం ఆయన భూభారతి ధరఖాస్తులపై విచారణ జరిపారు. స్థానిక రైతులు 22 ధరఖాస్తులను అందజేయగా నాయబ్ తహశీల్దార్ రాజేందర్ రెవెన్యూ సిబ్బంది చందు, రాజేశ్‌తో కలిసి వచ్చి రైతులకు నోటీసులు జారీ చేసి విచారణ నిర్వహించారు. తమ భూముల సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని త్వరగా పూర్తి చేసి తమకు న్యాయం చేయాలని రైతులు కోరారు. ధరఖాస్తులు ఇచ్చిన రైతులతో మాట్లాడి భూమి వివరాలు సేకరించి భూసమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

**బోనాల ఉత్సవాలు ఘనంగా జరుపుకోవాలి : ఎమ్మెల్యే తలసాని**

**కంటోన్మెంట్,జూన్ 20 ప్రభాతవార్త:** తెలంగాణ సాంస్కృతిని చాటి చెప్పే విధంగా ఆషాడ బోనాల ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించుకోవాలని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కోరారు. పాత బస్తీలోని ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ నూతన చైర్మన్‌గా గోపిశెట్టి రాఘవేందర్, కమిటీ ప్రతినిధులు శుక్రవారం మారేడ్‌పల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భం గా తలసాని మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు ప్రపంచ దేశాలలో ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఆషాడ బోనాల ఉత్స వాలను అత్యంత వైభవంగా జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పుగూడ మహంకాళి ఆలయ చైర్మన్ మధు గౌడ్, మైసమ్మ ఆలయ చైర్మన్ మధుసూదన్ యాదవ్, సభ్యులు భవానీ శంకర్, గురునాథ్ రెడ్డి, అనంద్,శంకర్ పాల్గొన్నారు.

### ఎం.సుదర్శన్‌రావు సేవలు మరువలేనివి: విపక్షనేత ఎస్ మధుసూధనాచారి

**కెపిహెచ్‌బి కాలనీ, జూన్ 20, ప్రభాతవార్త:** పేదల పక్షపాతి దివంగత తెలంగాణ ఉద్యమ నేత ఎం. సుదర్శన్ రావు సేవలు చిరస్మరణీయమని మండలి విపక్ష నేత సిరికొండ మధుసూదనా చారి అన్నారు. ఏం సుదర్శన్ రావు జయంతి సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గంలో జరిగిన పలు కార్యక్రమాలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా సుదర్శన్ రావు చిత్రపటానికి ఎమ్మెల్సీ కురుమయ్యగారి ఎమ్మెల్సీ నవీన్ రావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, ప్రముఖ సంఘ సేవకులు కురుమయ్యగారి కొండలరావు, ఎం అభిలాష్ రావు, బిజెపి కోరుట్ల ఇన్చార్జ్ సురభి నవీన్ రావ్, కపిల్ రాజు, గజ్జల నగేష్, పి రఘునందన్ నేత, రామ్మోహన్ రావు తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్ర సమితిలో ఏం సుదర్శన్ రావు కీలక భూమిక పోషించారని అన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం నిరంతరం కృషి చేసిన ఎం సుదర్శన్ రావు ఎంతోమంది నాయకులకు ఆదర్శనీయమని కొనియాడారు. ఇంకా ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు దుర్గారావు, దేవేందర్రావు, డి భాస్కర్ రెడ్డి, కన్నయ్య ,బిక్షపతి, మాచర్ల భద్రయ్య, సిహెచ్ అనిల్, లక్ష్మ ణ్, ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

### నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ఘట్‌కేసర్, జూన్ 20, ప్రభాతవార్త:** కరెంట్ నిర్వహణ పనుల కారణంగా శనివారం కరెంట్ సరఫరాకు అంతరాయం కల్గుతుందని ఉండదని ఏఈ బి.యశ్వంత్‌కుమార్ తెలిపారు. ఘట్‌కేసర్ విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని 11 కెవి యంనంపేట్ ఫీడర్‌లోని యంనంపేట్, ఇస్మాయిల్‌ఖాన్‌గూడలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు, 11 కెవి అవుషాపూర్ ఫీడర్ పరిధిలోని అవుషాపూర్ లో మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు, 11 కెవి బొక్కోనిగూడ ఏజిఎల్ ఫీడర్ పరిధిలోని ప్రశాంత్‌నగర్ కాలనీ, ఎన్‌ఎఫ్‌సీనగర్, ఘణాపూర్‌లో సాయంత్ర ం 4:30 గంటల నుంచి 5 గంటల వరకు కరెంట్ ఉండదని వినియోగదారులు గమనించి తమకు సహకరించాలని ఏఈ కోరారు.

## చెత్త సేకరణ ట్రాక్టర్ డీజిల్ కోసం నాయకుల బిక్షాటన



**తలకొండపల్లి జూన్20,ప్రభాతవార్త** :గ్రామపంచాయతీ చెత్త సేకరణకు బిక్షాటన చేసిన నాయకులుఈరోజు గట్టుఇప్పల పల్లి గ్రామంలో గతకొన్ని రోజులుగా గ్రామ పంచాయతీ పరిధిలో చెత్త సేకరణ ఆపేయడం జరిగింది, దీనిపై నాయకులు గ్రామ పంచాయతీ కార్యదర్శిని సంప్రదించగా వారు చెత్త సేకరణకు ట్రాక్టర్ లో పోయడానికి డబ్బులు లేవని అందువల్ల ట్రాక్టర్ తాళం చెవి తలకొండపల్లి మండల లీశిదీవీ గారికి ఇచ్చామని తెలియజేసారు, దీనిపై గ్రామ బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులంతా కలిసి కిరాణా షాపులు మరియు కొంతమంది పెద్దల వద్ద బిక్షాటన చేసి 11350(పదకొండు వేల మూడువందల యాభై) రూపాయలను సేకరించి గ్రామ కారోబార్ నరేష్ గారికి అందించి రేపటి నుండి మళ్లీ యదా విధిగా చెత్త సేకరణ చేయాలని కోరడం జరిగింది, అలాగే గ్రామ కార్యదర్శికి, తలకొండపల్లి కూడా మాట్లాడి సమస్య పరిష్కరించమనికోరడం జరిగింది, దీనిపై బీ ఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో బీ ఆర్ ఎస్ అధినేత అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు గ్రామ పంచాయతీ లో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తడి చెత్త పోడిచెత్త సేకరణకు వేర్వేరుగా డబ్బాలు ఇంటింటికి అందజేయడం జరిగింది, అలాగే ప్రతి గ్రామ పంచాయతీకి నూతనంగా ట్రాక్టర్ ను ఇప్పించి, సేకరించిన తడి పోడి చెత్తను వేర్వేరు గా చేసి వాటికి గ్రామం లోని కంపోస్టు యార్డులో పోయడం జరిగేది దానివలన గ్రామంలో ఈగలు దోమల నివారణ జరిగేది, కాని ప్రస్తుత ప్రభుత్వం డిజిల్ కు డబ్బులు ఇవ్వకపోవడం వల్ల చెత్త సేకరణ ఆగిపోయి వర్షాకాల ప్రభావం వల్ల ఈగలు దోమల బెడద ఎక్కువైందని, చెత్త వర్షానికి తడిసి గ్రామంలో మురుగు వాసన వస్తుందని నాయకులు ఆరోపించారు.

ఇకనైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని లేకపోతే గ్రామస్థులతో కలిసి తలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయం ముందు ధర్నా చేస్తామని నాయకులు హెచ్చరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జయమ్మ వెంకటయ్య, బీ ఆర్ ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, గ్రామ అధ్యక్షుడు ఏదుల రాజు, ఉపాధ్యక్షుడు కానుగుల జంగయ్య, బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు శరత్ చంద్ర శర్మ, మండల కృష్ణయ్య, అశోక్ గౌడ్, జైపాల్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి,ఏదుల శరత్ చంద్ర, బొల్లి కృష్ణయ్య,బొంబాయి రాజు, ఏదుల విజేందర్,నర్సింహ,జీవా కొండల్,ఆంజనేయులు,యాదయ్య పాల్గొన్నారు.

### నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

**నార్సింగి, జూన్ 20 ప్రభాతవార్త** : కొత్త సర్వీసులు రిలీజింగ్ చేయడం, మేయింటెనెన్స్ వర్క్ అండ్ ట్రీ కటింగ్ వలన నేడు ఈ క్రింది ప్రాంతాలలో కరెంటు సరఫరాలో అంతరాయం ఉంటుందని నార్సింగి సెక్షన్ ఏఈ వి.మణికం ఒక ప్రకటనలో తెలిపారు. మార్కెట్ యార్డు సబ్ స్టేషన్ 11.కేవీ పిజి కాలేజ్ ఫీడర్ పరిధిలో ఉదయం 11.గంటల నుంచి ఒంటి గంట వరకు ఫేయిర్ ఫీల్డ్ కాలనీ, ఈఈవి కాలనీ, పయనీర్ కాలనీ, వెంకటేశ్వర కాలనీలలో, 11.కేవీ వివేకానందనగర్ ఫీడర్ పరిధిలో ఉదయం పదిన్నర గంటల నుంచి 11.గంటల వరకు వివేకానందనగర్, నార్సింగి విలేజ్, నార్సింగి హైట్స్, ఖాబా కాలనీ, ఖాస్వా కాలనీ ప్రాంతాలలో కరెంటు సరఫరా ఉండదని తెలిపారు. అలాగే కోకాపేట్ సబ్‌స్టేషన్ 11.కేవీ బాబుఖాన్ ఫీడర్ పరిధిలో ఉదయం 9.గంటల నుంచి తొమ్మిన్నర గంటల వరకు 250.గజాలు,గోల్డెన్‌మైల్, బాబుఖాన్ విల్లాస్, గ్రాండ్ ఇన్‌ఫ్రా టెక్ విల్లాస్, దంతు స్వీట్‌హౌస్, 11.కేవీం అక్షయ పాత్ర ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2.గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు సెరెంటి అపార్టుమెంట్, ఉదయ్‌నగర్, రెడ్డిబస్తీ, కోకాపేట్ ప్రభుత్వ పాఠశాల డిపిఆర్ అపార్టుమెంట్, ఎర్‌వుడ్ అపార్టుమెంట్, రాజపుష్ప, వెస్ట్ అవెన్యూ విల్లాస్, ఓపెన్ స్కై విల్లాస్ అండ్ వెర్టెక్స్, 11.కేవీ కోకాపేట్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2.గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు కోకాపేట్ విలేజ్, లాన్‌జవ్ అపార్టుమెంట్, జెష్విత లక్సరీ అపార్ట్‌మెంట్, కోకాపేట్ 60.గజాలు, కోకాపేట్ 80.గజాలు, రాజీవ్ గృహకల్ప, గ్రీన్‌బ్లూసోమ్స్ అపార్టుమెంట్, ఈడెన్ గార్డెన్స్, పొలోమి అరుస్టోస్, అల్లురా నార్త్ స్టార్స్ విల్లాస్, ఇబ్రహీంబాగ్ సబ్ స్టేషన్ 11.కేవీ ఉస్మాన్ సాగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 10.గంటల నుంచి పదిన్నర గంటల వరకు సాయంత్రం నాలుగు నుంచి నాలుగున్నర గంటల వరకు రాందేవ్‌గూడ, ఇబ్రహీంబాగ్, నార్సింగిరోడ్డు, తారామతి బారాదరి రోడ్డు, 11.కేవీం అలిజాపూర్ ఫీడర్ పరిధిలో ఉదయం పది గంటల నుంచి 11.గంటల వరకు వైఎస్సార్ కాలనీ, వెంకటేశ్వరకాలనీ, పాషాకాలనీ, అలిజాపూర్, ఈవివి కాలనీ, ఫేయిర్‌ఫైల్డ్ కాలనీ, ఇబ్రహీంబాగ్, 11.కేవీ మిలిటరీ-1 ఫీడర్ పరిధిలో ఉదయం తొమ్మిదిన్నర గంటల నుంచి పది గంటల వరకు రాందేవ్‌గూడ విలేసజ్, వన్‌మోర్ నగర్, నెక్‌నాంపూర్ విలేజ్, ఇవివి కాలనీ, పయనీర్ ఎస్టేట్, వెంకటేశ్వర కాలనీ ప్రాంతాలలో, అలాగే సిబిఐటి సబ్‌స్టేషన్ 11.కేవీ శాంతి నగర్ కాలనీ ఫీడర్ పరిధలిట ఉదయం పది గంటల నుంచి పదిన్నర గంటల వరకు శాంతినగర్, సబితానగర్, ట్రెసరీ ల్యాండ్, సిబిఐటి కాలేజ్, 11.కేవీ గండిపేట్ ఫీడర్ పరిధిలో ఉదయం పదిన్నర గంటల నుంచి 11.గంటల వరకు గండిపేట్ విలేజ్‌లో నేడు కరెంటు సరఫరాలో అంతరాయం ఉంటుందని, విద్యుత్ వినియోగదారులు తమకు సహకరించాలని ఏఈ మణికంఠ కోరారు.

### అర్హులైన వృద్దులకు పెన్షన్లు మంజూరు చేయాలి సిపిఎం డిమాండ్

అడ్డగుట్ట,జూన్ 20 ప్రభాతవార్త: ప్రభుత్వం అందజేసే వితంతు,వికలాంగుల కొత్త పెన్షన్లను అర్హులైన నిరుపేదలకు అందజేయాలని సిపిఎం నాయకులు ఎం.అజయ్ బాబు, ఆంర్.మల్లేశల ఆధ్వర్యంలో శుక్రవారం మారేడ్‌పల్లి తహశీల్దార్ బీమయ్య గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. పెన్షన్లకోసం ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకొని సంవత్సరంన్నర పూర్తైన మంజూరుచేయడం లేదని ఆయన దృష్టికి తెచ్చారు. అర్హులైన లబ్దిదారులకు తక్షణమే కొత్త పెన్షన్లు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం.గోపాల్,బి.శారధలు పాల్గొన్నారు.

### నేడు పలు ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**నిజాంపేట్, జూన్ 20, ప్రభాతవార్త** : ప్రశాంతిహిల్స్ సబ్ స్టేషన్ నుండి 11కేవీ ప్రశాంతిహిల్స్ ఫీడర్ లో ఉదయం 09:00 నుండి 12:00 గంటల వరకు ప్రశాంతిహిల్స్, మధురానగర్, ఎన్టీఆర్ కాలనీలో భాగం, 11కేవీ పాండురంగ ఫీడర్ లో ఉదయం 10:30 నుండి 11:00 వరకు బందరు లేఅవుట్‌లో భాగం, రెడ్డిస్ అవెన్యూ, శ్రీనివాస కాలనీ ప్రాంతాలు, నిజాంపేట సబ్ స్టేషన్ నుండి11కేవీ శ్రీనివాస కాలనీ ఫీడర్ మధ్యాహ్నం 14:00 నుండి 17:00 గంటల వరకు శ్రీనివాస కాలనీ, బాలాజీ నగర్, కేటీఆర్ కాలనీ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండదని నిజాంపేట ఏఈ ఒక ప్రకటనలో తెలియజేశారు.11కేవీ ఎస్ ఎం ఎస్, నిజాంపేట, శ్రీ హోమ్స్, మల్లంపేట ఫీడర్లలో ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం 2:00 వరకు కేవీఆర్ రెయిన్‌బో కాలనీ, ఇందిరా నగర్, బాచుపల్లి జీపీ, కాకతీయ కాలనీ, కేకేఎం కాలనీ, బొల్లారం ఇండస్ట్రియల్ ఏరియా, శ్రీ హోమ్స్ కాలనీ, ఏ ఎస్ ఆర్ బృందావన్ కాలనీ, కెన్నెడీ స్కూల్ రోడ్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండదని బాచుపల్లి ఏఈ తెలిపారు.

**అమీన్పూర్ సబ్ స్టేషన్..**

33/11 కెవి అమీన్పూర్ సబ్ స్టేషన్ నుంచి ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 వరకు 11కేవీ బంధం కొమ్ము (అమీనాపూర్) ఫీడర్ లో..

11కేవీ ఓడిఎఫ్ ఫీడర్ లో ఓడిఎఫ్ కాలనీ ఫేస్ 1, ఓడిఎఫ్ కాలనీ ఫేస్ 2, హెచ్ పి పెట్రోల్ బ్యాంకు బ్యాక్, కే జి ఆర్ చౌరస్తా, అవంతిక బ్యాక్ సైడ్ బంధం కొమ్మ విలేజ్, శ్రీదాం, గ్రీన్ విల్లాస్, సబ్ స్టేషన్ బ్యాక్ సైడ్, కృష్ణ బృందావని టీచర్స్ కాలనీ,మైత్రి వ్యాలీ, శుభం ఇన్ఫ్రా, మారుతి హిల్స్, హిల్ టాప్ హిల్స్ ప్రాంతాలు.

11కేవీ అమీన్పూర్ ఫీడర్ లో మధ్యాహ్నం 02:00 గంటల నుండి 03:00 వరకు అమీన్పూర్ విలేజ్(కొంత ప్రాంతం), ఆబోదు అపార్ట్మెంట్ అండ్ సూర్య గ్లోబల్ స్కూల్, సురక్ష అబిటేట్, ఎన్టీఆర్ కాలనీ, అమీన్పూర్ విలేజ్, సాయిరాం నగర్ ఫేస్1, ఫేస్ 2, యాక్సెస్ పాపా, లక్ష్మీ ్మ నివాస్ ఏరియా, శంతన్ గ్రీన్ పార్క్, నరేంద్ర రావు కాలనీ, నవ్య లేక్, సహస్రనామ బీహెచ్‌ఈఎల్, గ్రీన్ ఫీల్డ్ , సాయి అంబికా ఫేస్ ఫేస్ 2 ప్రాంతాలు.

**వేమన సబ్ స్టేషన్..**

33/11 కెవి వేమన సబ్ స్టేషన్ నుంచి 11 కెవి బంధం కొమ్ము (వేమన) ఉదయం 10:00గంటల నుండి 01 :00 వరకు వీరారెడ్డి కాలనీ, ఎల్ సి ఆర్ టీచర్స్ కాలనీ, ప్రశాంత్ నగర్, దినేష్ హోమ్స్, వెంకట్ రమణా కాలనీ, నారాయణరెడ్డి కాలనీ, భవానిపురం, జవహర్ నగర్ కాలనీ, శివ సాయి నగర్, భ్రమరాంబిక ఎంక్లేవ్, ఎన్ బి ఆర్ ఎంక్లేవ్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండదని కాలనీ వాసులందరూ ఎలక్ట్రిసిటీ సిబ్బందికి సహకరించాలని అమీన్పూర్ సెక్షన్, ఏఏఈ ఆపరేషన్ ఆర్. వెంకట్ రామ్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## ఆకట్టుకున్న స్మితా మాధవ్ నృత్యరూపకం



**రవీంద్రభారతి, జూన్ 20ప్రభాతవార్త** : ప్రఖ్యాత సినీకవి వేటూరి సుందర రామమూర్తి రచించి బహుళ ప్రాచుర్యం పొందిన సిరికా కొలను చిన్నది పాటకు ప్రముఖ నాట్యగురువు, కళాకారిణి స్మితామాధవ్ నృత్యరూపకం కనువిందు చేయనుంది. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో ప్రముఖ సాంస్కృతిక సంస్థ రాగసప్తస్వరం నిర్వహణలో వేటూరి సతీమణి సీతామహాలక్ష్మి శుభాభినందనలతో 26 గురువారం రాత్రి రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ఈ నృత్యరూప ప్రదర్శన ఉంటుందని సంస్థ కన్వీనర్ వి.ఎస్.రాజ్యలక్ష్మి మీడియాకు తెలిపారు. బాలరామాయణంలో సీతగా నటించి అశేష ప్రజానీయ ప్రశంసలందుకొని అందరి హృదయాల్లో చెరగనిముద్ర వేసిన కళాకారిణి స్మితామాధవ్ 40మందికిపైగా తన శిష్యబృందంతో ప్రయోగాత్మకంగా తొలిసారిగా సిరికా కొలను చిన్నది నృత్యరూపకాన్ని ప్రతిష్ఠాత్మకంగా ప్రదర్శించనున్నట్లు రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా మాలక్ష్మి అధినేత యార్లగడ్డ హరీష్, విద్యావేత్త ప్రీతిరెడ్డి, సినీకవి భారవి, శాస్త్రవేత్త డా. జి.సతీష్‌రెడ్డి, తెలంగాణ భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ తదితరులు పాల్గొంటారని, అధికసంఖ్యలో సినీ కళాప్రేమికులు, ఔత్సాహిక ప్రేక్షకలు విచ్చేసి ప్రదర్శనన ఆస్వాదించి ప్రోత్సహించి విజయవంతం చేయాలని రాజ్యలక్ష్మి కోరారు.

### రైల్వే సిసిఎస్ వాటాదారులకు అండగా ఉంటాం : చిలుక స్వామి

**అడ్డగుట్ట, జూన్ 20 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సీసీఎస్‌లో సభ్యులుగా ఉండి మృతి చెందిన కుటుంబ సభ్యులు ఎల్లప్పుడు అండగా ఉంటుందని సీసీఎస్ అధ్యక్షులు చిలుక స్వామి తెలిపారు. రైల్వేలో పనిచేస్తూ సీసీఎస్ మెంబర్లుగా ఉన్న సభ్యులు నర్సయ్య,కల్పన, జాన్ విల్సన్,ఎండి గౌస్, మన్నెం వేణుగోపాల్, రాజులకు రావాల్సిన ఎం.బి.ఎఫ్. డబ్బులను శుక్రవారం సికింద్రాబాద్ సీసీఎస్ కార్యాలయంలో సొసైటీ అధ్యక్షులు చిలుక స్వామి చేతుల మీదుగా వారి నామినీలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీఉపాధ్యక్షులు రాంమోహన్, కార్యదర్శిశర్మ, డైరెక్టర్లు అంజియాదవ్,మహేశ్, రాజేందర్, రమేశ్, కృష్ణ యాదవ్, మురళీ పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి :సిఐ గంగాధర్

**కడ్తాల్, జూన్20,ప్రభాతవార్త:** సైబర్‌నేరాలపట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని కడ్తాల్ సిఐ గంగాధర్ అన్నారు. కడ్తాల్ మండలం ముద్విన్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలునిర్మల అధ్యక్షతన ఎర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాహాజరైన కడ్తాల్ సిఐగంగాధర్ మాట్లాడుతూ పెరుగుతున్న సాంకేతికతనుఆసరాగా చేసు కునికొందరుసైబర్ నేరాలకు పాల్పడుతున్నారన్నారు. విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహనపెంచుకోవాలన్నారు.

అంతేకాక సైబర్ మోసాలకు గురికాకుండా ఎలాంటిజాగ్రత్తలు తీసుకోవాలో చుట్టూ సమాజాన్ని విద్యార్థులు జాగృతం చేయాల న్నారు. మొబైల్ ఫోన్ ద్వారానే 90 శాతానికి పైగా సైబర్ నేరాలుజరుగుతున్నాయన్నారు.

వ్యక్తిగత సమాచారాన్నిలక్ష్యంగా చేసుకుని నేరగాళ్లు సైబర్ మోసాలకు పాల్పడుతు న్నారన్నారు.వాటి కట్టడికి అప్రమత్తత ఒక్కటే మార్గమన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం వైపు వెళ్తే జీవితాలు నాశనం అవుతాయన్నారు. విద్యార్థులు క్షణిక ఆవేశాలకు దూరంగా ఉండాలన్నారు.



ఎస్సై వరప్రసాద్, పోలీసులు,ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు

## కాలనీకి అదనపు బస్సుల సంఖ్య పెంచాలి



అదనపు పత్రం అందజేస్తున్న మార్కుట్ కమిటీ డైరెక్టర్ ఈగ శ్వేత రాజు ముదిరాజు

**కీసర, జూన్20, ప్రభాతవార్త:** అహ్మద్‌గూడ రాజీవ్‌గృహకల్ప,డబుల్ బెడ్ రూం ఇండ్లకు అదనపు బస్సుల సంఖ్య పెంచాలని కుషాయిగూడ డిపో మేనేజర్ మహేష్‌కుమార్‌కి శుక్రవారం మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టరు ఈగ శ్వేత రాజు ముదిరాజు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్బంగా ఆమే మాట్లాడుతూ గతంలో 2 బస్సులు 20 ట్రిప్పులు తిరిగేవని కానీ కాలనీకి జనాభాపెరగడంతోప్రజలునానాఇబ్బందులు పడుతున్నారని అన్నారు.అందుకే డిపో మేనేజర్‌కి విన్నవించగా 5 బస్సులు 45 ట్రిప్పులు నడుపుతామని హామీఇవ్వడం జరిగిందన్నారు.ఈ అవకాశాన్ని కాలనీవాసులు, ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అహ్మద్‌గూడ రాజీవ్‌గృహకల్ప,డబుల్ బెడ్‌రూంఇండ్ల రెండు కమిటీలు అదనంగా బస్సులు పెంచినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్‌జికెకాలనీ, డబుల్‌బెడ్‌రూం ఇండ్లఫేస్1 అధ్యక్షులు విజయ్‌కుమార్, అహ్మద్ గూడఫస్2 అధ్యక్షులు శ్రీహరిగౌడ్, కార్యదర్శిషేక్, ఉపాధ్యక్షులువరశురాం, కోశాధికారియాష్మిసుల్తానా, నాయకులుసంతోష్‌కుమార్, సురేష్, రమణ, మోహన్‌నర్సింగ్ రావు, విష్ణు, కధీర్, సయ్యద్, కుమార్ పాల్గొన్నారు.

### 108 ఉద్యోగులకు అండగా జివికే ఈఎంఆర్ఐ సంస్థ



విజేందర్ కుటుంబ సభ్యులకు చెక్కును అందజేస్తున్న ఈఎంఆర్ఐ సంస్థ హెచ్ఆర్ కిరణ్ కిషోర్

**కీసర, జూన్20, ప్రభాతవార్త:** 108 ఉద్యోగులకు జివికే ఈఎంఆర్ఐ సంస్థ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని తెలంగాణ 108 హెచ్ఆర్ కిరణ్ కిషోర్ అన్నారు.శుక్రవారం 108లో అవుదాపురం విజేందర్ విధులు నిర్వహించి ఇటీవలే తీవ్రఅనారోగ్యంతో మరణించడం జరిగింది.ఈ సందర్బంగా హెచ్ఆర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో భాగంగా కానీ ఏ అనారోగ్య కారణాలు వల్ల కానీ ఏ ఉద్యోగస్తులకు ప్రాణాలు కోల్పోతే వారికి ఈఎంఆర్ఐ హెల్త్ సర్వీసెస్ సంస్థ నుండి బాధిత కుటుంబాలకు కంపెనీ నుంచి 5 లక్షల రూపాయలను ఇస్తుందనిఅన్నారు.ఇట్టిరూపాయల చెక్కును ఉద్యోగస్తుల నామినీకి అంద జేస్తామని తెలిపారు. ఈమేరకు అవుదాపురం విజేందర్ కుటుంబ సభ్యులకు 5లక్షల రూపాయల చెక్కును అందజేశారు.కంపెనీ వారికి విజేందర్ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

### దేవునిపడకల్ కు రెండు హైమాస్టు లైట్స్



**తలకొండపల్లి, జూన్20,ప్రభాతవార్త :** తలకొండపల్లి. మండలంపరిధిలోని దేవునిపడకల్.గ్రామానికినూతనంగారెండు హైమాసులైట్స్ మంజూరీయేనట్లు మాజీ సర్పంచ్ శ్రీశైలం తెలిపారు. కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణ గారి సహకారం తో దేవునిపడకల్ గ్రామానికి రెండు (2) ఐమాక్స్ లైట్స్ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.గ్రామంలో ఉన్నటువంటి బస్టాండ్‌కు పెయింట్. సొంతఖర్చులతోవేయించడం జరిగిందనీ. శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డిదేవునిపడకల్‌కుకృషిచేసినందుకుధన్య వాదములు తెలుపు తున్నట్లు ఆయన చెప్పారు.

### లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేత



**దుద్యాల్, జూన్ 20, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఈర్లపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు రవి నాయక్ మంజూరు పత్రాలు అందజేశారు. లబ్ధిదారులైన ఈశ్వరమ్మ, వెంకటయ్యగౌడ్, వీజీబాయి, కిషన్‌నాయక్ ఇళ్లకు భూమి పూజ చేసి ప నులు ప్రారంభించారు. గ్రామపంచాయతీ సెక్రటరీ సూర్య ప్రకాష్, ఇందిరమ్మ కమిటీ మెంబర్లు,గ్రామకాంగ్రెస్ పార్టీనాయకులు పిట్ల మొగులయ్య, రవినాయక్,రాహుల్,పెంటప్ప, కొటేశ్వర్ నాయక్, రామయ్య పాల్గొన్నారు.

### ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడే వారిపై అధిష్టానానికి ఫిర్యాదు చేస్తాం

**యూసుఫ్‌గూడ, జూన్20, ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని రహ్మత్‌నగర్ డివిజన్ పరిధిలో మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని ఉన్న కార్యకర్తలకు ఎలాంటి గుర్తింపు ఇవ్వకుండా బీఆర్‌ఎస్ పార్టీలోనుంచి కాంగ్రెస్ పార్టీలోచేరినవారితోపార్టీప్రతిష్టకుభంగం కలిగేలా వ్యవహరిస్తున్నారనిడివిజన్ కాంగ్రెస్ కమిటి నాయకులు తీవ్రంగా ఖండించారు. గత మూడు రోజుల క్రితం జిహెచ్‌ఎంసి యూసుఫ్‌గూడ సర్కిల్ 19ఏఎమ్‌సి అధికారి బాలరాజుపై స్థానిక కార్పోరేటర్ అతని అనుచరులుదాడి చేసిన విషయమై డివిజన్ కాంగ్రెస్ నాయకులు బాలరాజుకు మద్దతు పలుకుతూ విషయాన్ని ఖండించారు. ఎవరైతే బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెష్ పార్టీలో చేరి ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నారో అటువంటి వారిపై అధిష్టానం దృష్టికి తీసుకువెళతామని తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ కమిటి ప్రధాన కార్యదర్శి నాగరాజు, మహిళా కాంగ్రెస్ కమిటి ఉపాధ్యక్షురాలు సువర్ణమ్మ, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాయిసూరజ్, పర్వీన్ బేగం, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శివ, సాంబన్న, యాదయ్య, పెన్‌హర్, ప్రకాష్, బాబా, లలిత, ఇందిరా, విజయ, ు పాల్గొన్నారు.

### విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ

**అత్తాపూర్ జూన్ 20,ప్రభాతవార్త** : రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని గణేష్ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయిని రమాదేవి ఆధ్వర్యంలో పాఠ్యపుస్తకాలపంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక నాయకులు రాజు గౌడ్, బాస శ్రీనివాస్, పులిజాల వివేక్, గట్టయ్య హాజరై విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించారు. ఈ సందర్భంగా రాజు గౌడ్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి చదువులో ముందుకు సాగాలన్నదే తమ ఆశయమని, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సకాలంలో పుస్తకాలు అందజేయడం సంతోషకరమని పేర్కొన్నారు. . ప్రధానోపాధ్యాయిని రమాదేవి మాట్లాడుతూ...ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడమే తమ లక్ష్యమన్నారు. ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీతో విద్యార్థులపై ఆర్థిక భారం తగ్గి, వారిలో చదువు పట్ల ఆసక్తి పెరుగుతుందని తెలిపారు. పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న స్థానిక నాయకులు రాజు గౌడ్, బాస శ్రీనివాస్, పులిజాల వివేక్, గట్టయ్యలకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారి సహాయ సహకారాలు పాఠశాల అభివృద్ధికి ఎంతో తోడ్పడుతున్నాయని ఆమె పేర్కొన్నారు. ఉపాధ్యాయులు సుధా, రోహిణి, సంతోషి సరోజ, రాజశేఖర్ గౌడ్, శరత్ పాల్గొన్నారు.



ఐఐటి హైదరాబాద్ ప్రవేశ ద్వారం

## మెరుగైన ర్యాంకు సాధించిన ఐఐటి హైదరాబాద్

**సంగారెడ్డి బ్యూరో జూన్ 20, ప్రభాతవార్త :** ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ హైదరాబాద్(ఐఐటిహెచ్) క్యూఎస్ వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్ 2026లో మెరుగైన స్థానంతో గ్లోబల్ అకడమిక్ ల్యాండ్ స్కేప్‌లో దూసుకుపోతుందని ఐఐటి డైరెక్టర్ ప్రొఫెసర్ బిఎస్ మూర్తి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 664 యొక్క ప్రత్యేకమైన గ్లోబల్ ర్యాంక్‌ను సాధించిందని అన్నారు. ఇది గత సంవత్సరం 681690 ఉన్న స్థానం నుండి గణనీయమైన పెరుగుదలని అన్నారు. ఐఐటి హైదరాబాద్ సైటేషన్ పర్ ఫ్యాకల్టీలో టాప్ 10 శాతం గ్లోబల్ ఇన్‌స్టిట్యూట్‌లలో స్థానాన్ని సంపాదించుకుందని ఆయన అన్నారు.

## ఇళ్ల మంజూరు పత్రాలు పంపిణీ


మంజూరు పత్రాలు అందజేస్తున్న టీజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి

**సంగారెడ్డి మున్సిపాలిటీ జూన్ 20 ప్రభాతవార్త :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇంటి నిర్మాణం కలను నెరవేర్చేందుకు కృతనిశ్చయంతో ఉందని టీజీఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు శుక్రవారం సంగారెడ్డి మున్సిపాలిటీ ఆవరణలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరైన లబ్ధిదారులకు మంజూరు పాత్రలు అందించడానికి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇండ్ల నిర్మాణం గురించి మాటలతోనే కాలం గడిపిందని, కాంగ్రెస్ ప్రభుత్వం చేతలతో నిరూపిస్తుందని గుర్తు చేశారు. సమావేశంలో మునిసిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, హౌసింగ్ పీడీ చలపతిరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ విజయలక్ష్మి ౖమ్మ, డిప్యూటీ ఈఈ ఇంతియాజ్, పీసీసీ ప్రధాన కార్యదర్శి అనంత కిషన్ తోపాజి, కూన సంతోష్, బొంగుల రవి, మాజీ కౌన్సిలర్లు, వార్డు ఆఫీసర్లు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మంత్రి వివేక్ వెంకటస్వామికి సన్మానం


మంత్రి వివేక్ వెంకటస్వామిని సన్మానిస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు

**సిద్దిపేట రూరల్, జూన్ 20,ప్రభాతవార్త :** రాష్ట్ర కార్మిక, భూగర్భ గనుల శాఖ, మెదక్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని సిద్దిపేటలో శుక్రవారం ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జెఏసి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కారించారు. ఈ సందర్భంగా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు సాకి అనంద్, ఔట్‌సోర్సింగ్ రాష్ట్ర జెఏసి చైర్మన్ పుల్లగుర్ల రాజిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నమల్ల యాదగిరి, డివిజన్ కమిటీ అధ్యక్షులు పోతుల నర్సింహులు, జిల్లా కమిటీ కార్యదర్శి పోతుల రాజమల్లు, కమిటీ సభ్యులు గుండాల సాయిబాబా, కేశవరాజు, సంతోష్, బిక్షపతి, కపిల్‌రెడ్డి, రాజేష్,నవీన్, బాల్‌రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కబ్జా భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి


కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూములను కాపాడాలని వినతి పత్రం

**కొండపాక, జూన్ 20, ప్రభాతవార్త :** కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ స్థలాలను కాపాడాలని, చెరువులు, కాలువలు పూడిక తీయించాలని సిపిఎం మండల కార్యదర్శి అమ్ముల బాల్‌నర్సయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం వెలికట్టలో జరిగిన భూ భారతి రెవెన్యూ సదస్సులో ఆయన డిప్యూటీ తహసీల్దార్ లావణ్యకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ చెరువుల కింద, గొలుసు కట్టు కాలువల్లో పేరుకుపోయిన పూడికను తీయించాలన్నారు. చెరువులను, చెరువు కాలువలను, గ్రామ కంఠం భూములను ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు కబ్జాలు చేస్తున్నరన్నారు. కబ్జాలకు గురవుతున్న భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని భూమిలేని నిరుపేదలకు పంచాలని లేదా ప్రభుత్వ అవసరాలకు వాడుకోవాలని అయన సూచించారు. వెలికట్ట గ్రామ ఊర చెరువు మత్తడిని నూతనంగా నిర్మించాలని కోరారు. వర్షపు నీరు వృదా పోతుందని, దాంతో చెరువుకు గండిపడి అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం ఉన్న చెరువు మత్తడిని మార్చి చెరువుకు చివరి భాగాన కట్టలన్నారు.

## హుస్నాబాద్ డాక్టర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

**హుస్నాబాద్ రూరల్, జూన్ 20, ప్రభాతవార్త :**

హుస్నాబాద్ డాక్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా డాక్టర్ కొండి సప్తరుషి, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ రమాదేవి, కోశాధికారిగా డాక్టర్ సందీప్, గౌరవాధ్యక్షులు డాక్టర్ అక్కు శ్రీనివాస్, గౌరవ సలహాదారులుగా డాక్టర్ తిరుపతి, డాక్టర్ ధర్మలతోపాటు 15 మంది వైద్యుల బృందంతో కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.


డాక్టర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

# పేదల సంక్షేమమే సిఎం రేవంత్‌రెడ్డి లక్ష్యం

**రూ.200 కోట్లతో గజ్వేల్‌లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటుకు హామీ**

**-2938 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ కాపీల పంపిణీ**

**-మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి**


మాట్లాడుతున్న మంత్రి వివేక్ వెంకటస్వామి

**గజ్వేల్, జూన్ 20 (ప్రభాతవార్త):** ఆనాడు ఇందిరమ్మ పేద ప్రజల కోసం ఇందిరమ్మ ఇండ్లను అందించి పేద ప్రజల గుండెల్లో నిలిచారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. శుక్రవారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని బింగి ఎల్లయ్య గార్డెన్‌లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసిడింగ్ కాపీలను అందించారు. ఈ సందర్భంగా మంత్రి గడ్డం వివేక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారధ్యంలో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. పేద ప్రజల అభివృద్ధి కోసం సిఎం రేవంత్‌రెడ్డి కంకణబద్ధులై ఉన్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో ఏనాడూ అర్హులైన నిరుపేదలకు రేషన్‌కార్డులు మంజూరు చేయలేదని, నేడు రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద రూ.10 లక్షల వరకు పేద ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు. సుమారు 900 కోట్ల రూపాయలు సిఎం రిలీఫ్‌ఫండ్ కింద ఇచ్చామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చర్చించి గజ్వేల్ నియోజకవర్గంలో సైతం 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా తీరుస్తున్నామని, అందులో భాగంగానే రూ.13వేల కోట్లతో సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. సన్న వడ్లకు రూ.500 బోనస్ కల్పించిందన్నారు. వర్షాకాలంలో పేద ప్రజలు ఇబ్బంది పడవద్దనే ఉద్దేశంతో చౌకధర దుకాణాల ద్వారా ఒకేసారి మూడు నెలల సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు మరో వారం పది రోజుల్లో రైతులందరికీ రైతు భరోసా సహాయం తమ ఖాతాల్లో వేస్తామన్నారు. సొంత ఇల్లు ఉండాలనే పేద ప్రజల కోరిక మేరకు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకున్నా పేద ప్రజలకు సహాయం చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందన్నారు. రూ.5 లక్షలతో 600 చదరపు ఫీట్ల కంటే ఎక్కువ ఇల్లును నిర్మించుకోరాదని ఈ సందర్భంగా పేర్కొన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో ఇందిరమ్మ గృహాలను 2వ విడుత 2938 మంది లబ్ధిదారులకు ప్రొసిడింగ్ కాపీలను అందించారు. సిద్దిపేట జిల్లాలో ఏమైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకువస్తే నేను సిఎం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవరెడ్డి, జిల్లా కలెక్టర్ హైమావతి, జిల్లా అదనపు కలెక్టర్లు గరిమ అగర్వాల్, అబ్దుల్ హమీద్, గజ్వేల్ ఆర్డీవో చంద్రకళ, హౌజింగ్ పిడి దామోదర్‌రావు, గజ్వేల్, వంటిమామిడి, కుకునూర్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్లు నరేందర్‌రెడ్డి, విజయ మోహన్, విరూపాక్ష శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్, కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, ఊడెం శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి

**-ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు**

**రంగారెడ్డి అర్బన్, జూన్ 20, ప్రభాతవార్త:** హైదరాబాద్ చుట్టుపక్కల వేగంగా అభివృద్ధి చెందుతున్న మున్సిపాలిటీల అభివృద్ధిని పరిశీలించుటకు గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు గాను ఈ పర్యటన ఉద్దేశమని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తెలిపారు. శుక్రవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు శంషాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌ను జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, సంబంధిత శాఖల సెక్రటరీలతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ ఇటీవల కొన్ని గ్రామాలు ఓఆర్ఆర్ అవతలివైపు, ఓఆర్ఆర్ పక్కనగల గ్రామాలు, జిహెచ్ఎంసిలో విలీనమైనందున ఆయా గ్రామాల మౌలిక సదుపాయాలు ఏమేరకు అభివృద్ధి చెందుతున్నాయో తెలుసుకోవటానికి ఈ మున్సిపాలిటీని సందర్శిస్తున్నానని ముందుగా నేడు శంషాబాద్ మున్సిపాలిటీని సందర్శిస్తున్నట్లు తెలిపారు. తాగునీటి సౌకర్యం సమీక్షించగా దానిపై జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన కాలనీలలో పైప్ లైన్లను వేయాలని అందుకు సంబంధించిన ఎస్టిమేట్లను వెంటనే సమర్పించాలని సంబంధిత అధికారులు ఆదేశించడం జరిగిందని, జిల్లాలో ఎక్కడ తాగునీటి కొరతలేకుండా కావలసిన నిధులను గ్రామపంచాయతీలకు, మునిసిపాలిటీలకు విడుదల చేస్తున్నట్లు వివరించారు. తదుపరి ముఖ్య కార్యదర్శి పన్ను వసూళ్లలో ఈ సంవత్సరము 23


వివరాలు తెలుసుకుంటున్న సిఎస్ రామకృష్ణారావు

శాతంఅతి తక్కువగా చేయడంపై లక్ష్యాలను అధిగమించాలని, కొత్తఇళ్ల అసెస్మెంట్‌లను చేయించి మున్సిపాలిటీల ఆదాయం పెంచాలని అధికారులకు సూచించారు. పారిశుద్యం నిర్వహణ ఏ విధంగా ఉందని, ప్రజలనుండి సమస్యలు రాకుండా చూడాలని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వాటి పురోగతిపై సంబంధిత అధికారులను అడిగి తెలుసు కున్నారు. మున్సిపల్ పరిధిలో విద్యుత్ దీపాలు వార్డుల్లో నాలాల శుభ్రత తదితరఅంశాల్లో తగిన ప్రాధాన్యత ఇచ్చి ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పని చేయాలని అధికారులకు ముఖ్య కార్యదర్శి సూచించారు. అనంతరం కొత్వాల్ గూడాలో నిర్మాణంలో ఉన్న హెచ్ఎండిఏ ఎకో పార్కును సందర్శించి అక్కడి పక్షుల పార్కులోని వివిధ దేశాల పక్షులు, గార్డెనింగ్ ప్రత్యేక ఆకర్షణగా ఉన్నాయని నిర్వాహకులకు తెలియజేశారు.తదుపరి రాజేంద్రనగర్ బుద్వేల్‌లోని ప్రభుత్వ భూములను పరిశీలించారు. ఈ పర్యటనలో రాష్ట్ర మున్సిపల్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఇలంబర్తి, హెచ్ఎండిఏ సెక్రటరీ సర్ఫరాజ్ అహ్మద్, జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్, ఆర్డిఓ వెంకట్‌రెడ్డి, పీడీ హౌసింగ్ నాయక్, అధికారులు పాల్గొన్నారు.

## పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు

**శామీర్‌పేట, జూన్ 20 ప్రభాతవార్త :** అర్హులైన పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు మంజూరు ఇవ్వటం జరిగిందని, త్వరగా నిర్మించుకుని లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బి.నర్సింలుయాదవ్ సూచించారు. శుక్రవారం మూడుచింతలపల్లి మండలంలోని నారాయణపూర్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఆయన అధికారులతో, నాయకులతో కలిసి భూమిపూజ చేసి ముహూర్తం చేశారు. నారాయణపూర్‌లో 8 ఇళ్ల నిర్మాణాలకు భూమిపూజ చేసి పనులకు ముహూర్తం చేశారు. ఈసందర్భంగా మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలు యాదవ్ మాట్లాడుతూ పేదల ఆశలు నెరవేర్చటానికి సిఎం రేవంత్‌రెడ్డి పక్కా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు మంజూరు ఇచ్చారని లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇందిరమ్మ ఆశయసాధనకు పేదలకు పక్కాఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. కార్యక్రమంలో మండల ఎంపిపి మంగతాయారు, మాజీ వైస్ఎంపిపి మంద శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచు యు.రాంచందర్, మాజీ ఎంపిటిసి అఖిలేశ్‌రెడ్డి, నాయకులు గుర్రం బస్వారెడ్డి, దోసకాయల వెంకటేశ, బండి జగన్నాధం, దామోదర్‌రెడ్డి, హరిమోహన్‌రెడ్డి, రత్నాల మహేశ్, తుంకి రమేశ్, కీసరి భానుచందర్, సంజీవ, నర్సింహ్మా, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**శామీర్‌పేట, జూన్ 20, ప్రభాతవార్త :** మజీద్‌పూర్ గ్రామానికి చెందిన అబ్బగౌని ఆనంద్‌కు వైద్య సేవల కోసం ప్రభుత్వం నుంచి సిఎం రిలీఫ్ ఫండ్ మంజూరు కావటంతో మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి చెక్కును అందజేశారు. శుక్రవారం శామీర్‌పేట మండలంలోని మజీద్‌పూర్ గ్రామానికి చెందిన బాధిత కుటుంబానికి సిఎం రిలీఫ్‌ఫండ్ రూ. 31,500 మంజూరు కావటంతో ఆ చెక్కును ఎమ్మెల్యే మల్లారెడ్డి ఆయన నివాసంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ మాజీ సర్పంచు,మండల బిఆర్ఎస్ అధ్యక్షులు ఎస్.మోహన్‌రెడ్డి, మండల బిఆర్ఎస్ నాయకులు వంగ వెంకట్‌రెడ్డి, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ కోదండరామస్వామి వార్షికోత్సవ పూజలు

**ఘట్‌కేసర్, జూన్ 20, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్ లోని శ్రీరామ కళ్యాణ కామేశ్వరీ నవశక్తి దేవస్థానంలో 30వ వార్షిక మహోత్సవ పూజలు ఘనంగా నిర్వహించారు. శ్రీసీతా సమేత కళ్యాణ కోదండ రామస్వామి వార్షికోత్సవం సందర్భంగా బ్రహ్మశ్రీ గబ్బిట కాశికోటేశ్వరశర్మ బ్రహత్వంలో అర్చకుల మంత్రోచ్ఛరాల మధ్య మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు జరిపించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు బొక్క ప్రభాకర్‌రెడ్డి దంపతులు పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. శుక్రవారం ప్రాత కాలపూజ, నవ కలశములతో అభిషేకం, మూలమంత్ర హోమం, శాంతి కళా హోమం, శ్రీకళ్యాణ కోదండరామస్వామి శాంతి కళ్యాణం, మహాపూర్ణాహుతి, ధ్వజా ఆరోహణం, అవభృథము, మహాదాశీర్వచనము తదితర పూజలు జరిగాయి. భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ చేసి అర్చకులను చైర్మన్ సత్కరించారు.

## కేంద్రం ఆపరేషన్ కగార్‌ను ఆపాలి: ధర్మేంద్ర

**ఘట్‌కేసర్, జూన్ 20, ప్రభాతవార్త:** దేశ సంపదను కార్పొరేట్లకు అప్పగించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ నిర్వహించడం అన్యాయమని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంధ్ర విమర్శించారు. ఘట్‌కేసర్ అంబేద్కర్ విగ్రహం ఆవరణలో శుక్రవారం ఏఐవైఎఫ్ ఘట్‌కేసర్ మండల సమితి ఆధ్వర్యంలో ఛలో రాజ్‌భవన్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆపరేషన్ కగార్‌ను ఆపాలని డిమాండ్ చేస్తూ ఈనెల 23న ఛలో రాజభవన్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. మావోయిస్టులతో కేంద్రం చర్చలు జరపాలని అటవీ సంపద, ఖనిజాలు, వనరులు, భూమిని కార్పొరేట్ సంసలకు అప్పగించే కుట్రలో భాగంగానే ఆపరేషన్ కగార్‌ను చేపట్టారని పేర్కొన్నారు. మావోయిస్టుల హత్యలపై సుప్రీంకోర్టు న్యాయమూర్తితో నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో తలపెట్టిన ఛలో రాజ్‌భవన్ కార్యక్రమానికి పెద్దఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి.సత్యప్రసాద్, ఘట్‌కేసర్ మండల సమితి కార్యదర్శి సంపంగి శివ, జిల్లా ఉపాధ్యక్షులు గిరిబాబు, ఘట్‌కేసర్ మండల కార్యవర్గసభ్యులు శివకుమార్, వెంకటేశ్, చెన్నయ్య, అంజి, శ్రీను, పద్మ, పద్మశ్రీ పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్ల కథ కంచికేనా ?

**-ముందుకు సాగని విచారణ**

**-తప్పించుకుంటున్న సూత్ర, పాత్రధారులు**

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** తాండూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో చోటు చేసుకున్న అక్రమాలపై విచారణ కథ కంచికి చేరిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. గత నెల పెద్ద సంఖ్యలో ఇల్లీగల్‌గా ప్లాట్ల రిజిస్ట్రేషన్ జరిగినట్లు 'వార్త' దినపత్రిక వెలుగులోకి తెచ్చిన విషయం తెలిసిందే. అందుకు స్పందించిన ఉన్నతాధికారులు ఇద్దరు ఇన్చార్జ్ సబ్ రిజిస్ట్రార్లపై వేటు వేశారు. అక్రమంగా చేపట్టిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను హోల్డ్‌లోపెట్టారు. తదుపరి ఆదేశాలు వచ్చేంత వరకు ఈప్లాట్ల క్రయవిక్రయాలను నిలిపివేశారు. పెద్ద ఎత్తున అమ్యామ్యాలు ఇచ్చి రిజిస్ట్రేషన్లు చేసుకున్న రియల్ వ్యాపారులు పరేశాన్ అయ్యారు. పైగా ప్లాట్లు కొనుగోలు చేసిన వినియోగదారులకు పిడుగుపాటుగా మారింది. ఈ డాక్యుమెంట్లను రద్దు చేయాలని రెవెన్యూమంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వరకూ వెళ్లారు. అయితే, ఈ డాక్యుమెంట్లను రద్దు చేయాలా, లేక భారీగా పెనాల్టీ విధించాలా అనేకోణంలో ఉన్నతాధికారులు యోచించారు. అక్రమాలు జరిగి సుమారు రెండు నెలలు గడుస్తున్నా విచారణ మాత్రం ముందుకు సాగడం లేదని విమర్శలు వస్తున్నాయి. ఇల్లీగల్ రిజిస్ట్రేషన్ల వెనక వివిధపార్టీల నాయకులు, పలువురు డాక్యుమెంట్ రైటర్లు ఉన్నారని సస్పెండ్‌కు గురైన ఇద్దరిలో ఓ ఉద్యోగి ఉన్నతాధికారుల ముందు వాపోయినట్లు సమాచారం. వారందరిపై చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో వారి బండారం హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో బయటపెడతానని స్పష్టం చేశారని విశ్వసనీయ వర్గాల సమాచారం. తాండూరుకు చెందిన రియల్టర్లు, ఆయా పార్టీల నేతలు హైదరాబాద్‌కు వెళ్లి సదరు బాధిత ఉద్యోగిని బుజ్జగించినట్లు తెలిసింది. త్వరలో సస్పెన్షన్ ఎత్తివేయిస్తామని కూడా మాట ఇచ్చినట్లు సమాచారం. ఈ తతంగం తెలిసిన ఓ అధికారి కూడా విచారణ నివేదికను నీరుగార్చుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి. త్వరలో తాండూరుకు రెగ్యులర్ రిజిస్ట్రార్‌ను నియమించే అవకాశాలు ఉన్నాయి. అయితే, ఇక్కడ ఉన్న ఒత్తిళ్లను తట్టుకోవడం కష్టమని భావించిన పలువురు రిజిస్ట్రార్లు తాండూరుకు వెళ్లలేమని స్పష్టంచేసినట్లు అధికారవర్గాల సమాచారం. ఇంత జరిగినా తాండూరు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు చుట్టూ ఇంకా పలువురు మధ్యవర్తులు తిరుగుతూనే ఉన్నారు. కొత్తగా మరి కొన్ని ఇల్లీగల్ డాక్యుమెంట్లను రిజిస్ట్రేషన్ చేయించాలన్న యోచనలో ఉన్నారని తెలుస్తున్నది.


తిమ్మారెడ్డిపల్లిలో భూ భారతి దరఖాస్తులను స్వీకరిస్తున్న దృశ్యం

## రైతులు సంతోషంగా ఉంటే జీర్ణించుకోలేని ప్రతిపక్షాలు

**ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము విజయ్**

**కొండపాక, జూన్ 20, ప్రభాతవార్త :** భూ భారతి చట్టం ద్వారా రైతులు సంతోషంగా ఉంటే ప్రతిపక్షాలు జీర్ణించుకోలేక పోతున్నాయని ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము విజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం తిమ్మారెడ్డిపల్లిలో భూ భారతి రెవెన్యూ సదస్సుకు అయన హాజరై రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రైతుల పాలిట గుదిబండగా మారిన ధరణి స్థానంలో భూ భారతి చట్టం రావడంతో రైతులకు ఎంతో మేలు జరిగిందన్నారు. రైతులు సంతోషంగా ఉండడం చూసి ప్రతిపక్షాలు జీర్ణించుకోలేకపోతున్నాయని మండి పడ్డారు. అనంతరం తహసీల్దార్ వై. శ్యామ్ మాట్లాడుతూ ఇప్పటి వరకు 728 దరఖాస్తులు వచ్చినట్లు అయన తెలిపారు. సాధ్యమైనంత వరకు రైతుల సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షుడు వడ్డకొండ రవీందర్, నాయకులు గోవర్ధన్‌రెడ్డి, అకారం సరోజ, శ్రావణి, బ్రహ్మం, నర్సింలు, నాగరాజు, ఎన్ఎస్‌యుఐ జిల్లా కార్యదర్శి భాను, సంతోష్, కిషన్, మనోజ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ధర్నాతో దిగివచ్చిన అధికారులు


ధర్నా చేస్తున్న భూనిర్వాసితులు, బిజెపి నాయకులు

**ములుగు, జూన్ 20 (ప్రభాతవార్త):** కొండపోచమ్మ భూనిర్వాసితులకు ఇవ్వాల్సిన ప్యాకేజీలు వెంటనే అందజేయాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్‌గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండలకేంద్రమైన ములుగు తహసీల్దార్ కార్యాలయం ముందు భూనిర్వాసితులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువారం రాత్రి మండల పరిధిలోని తునికిబొల్లారం ఆర్‌అండ్‌ఆర్ కాలనీ మామిడ్యాల గ్రామానికి చెందిన దాచారం అనిల్ ఆత్మహత్య చేసుకున్నాడని, నిర్వాసితుడి కుటుంబానికి ప్యాకేజీ అందక మనస్థాపంతో ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వం కొండపోచమ్మ భూనిర్వాసితులకు రావాల్సిన ప్యాకేజీలు వెంటనే అందజేయాలని అన్నారు. తహసీల్దార్ కార్యాలయం ముందు బాధిత కుటుంబసభ్యులు, భూనిర్వాసితులతో కలిసి అధికారులను కార్యాలయంలోకి పోనివ్వకుండా ధర్నా నిర్వహించారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తహసీల్దార్ ఆరీఫా తీసుకుపోగా, ఎంపి రఘునందన్‌రావు సైతం కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడడంతో నెలరోజుల వ్యవధిలో నిర్వాసితులకు ప్యాకేజీలు అందేలా చూస్తామని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు. అధికారుల మాటను నమ్మలేమని మాకు రాతపూర్వకంగా ఇవ్వాలని కోరడంతో తహసీల్దార్ ఆరీఫా రాతపూర్వకంగా బిజెపినాయకులకు రాసిచ్చారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : డిఎస్‌పి


గోడపత్రిక విడుదల దృశ్యం

**పెద్ద శంకరంపేట, జూన్ 20, ప్రభాతవార్త :** సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మెదక్ డి.ఎస్.పి ప్రసన్న కుమార్ తెలిపారు. శుక్రవారం నాడు పెద్ద శంకరంపేట పోలీస్ స్టేషన్లో సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించేందుకు గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి ప్రసన్నకుమార్ మాట్లాడుతూ వివిధ రకాల సైబర్ క్రైమ్ల వల్ల ప్రజలు ఏ విధంగా మోసపోతున్నారో వివరించారు. అదేవిధంగా మోసపోకుండా ఉండేందుకు ఏ విధంగా జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. సైబర్ క్రైమ్‌ల వల్ల డబ్బులు పోగొట్టుకుంటే ఏ విధంగా ఫిర్యాదు చేయాలో తెలిపారు. ఈ వాల్ పోస్టర్లను మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ప్రజలకు కనిపించే విధంగా, అవగాహన కలిగే విధంగా అంటించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లాదుర్గ సిఐ రేణుక, ఎస్సైలు ప్రవీణ్ రెడ్డి, శంకర్ , ఏఎస్ఐ చంద్రమోహన్ పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన


ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న కాంగ్రెస్‌నాయకులు

**రామాయంపేట, జూన్ 20, ప్రభాతవార్త :** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం శంకుస్థాపన చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ళ పథకంలో.. ఇల్లు మంజూరు అయిన కస్తూరి రజిత భర్త యాదగిరి పూజ చేశారు. 6వ వార్డు వారు 5వ వార్డు లోని మల్లన్న దేవాలయం వద్ద ఉన్న తమ ప్లాట్ లో భూమి పూజ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుప్రభాతరావు,రమేష్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు దేమే యాదగిరి, సుందర్ సింగ్, 6వ వార్డు అధ్యక్షులు అల్లాడి వెంకటేష్, 5వ వార్డు అధ్యక్షులు రెవెల్లి వినయ్ సాగర్, చింతలు స్వామి, పోచమ్మల గణేష్, ప్రసన్న మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఆలయ భూమి ఆక్రమణపై కలెక్టర్‌కు ఫిర్యాదు

**ఘట్‌కేసర్, జూన్ 20, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్ లోని శ్రీభ్రమరాంబికా మల్లిఖార్జునస్వామి దేవాలయ భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆలయ ధర్మకర్తల కంట్లం గౌరీశంకర్ మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. సర్వేనంబర్ 971 లో ఆలయానికి చెందిన 2-31 ఎకరాల భూమి ఉందని తెలిపారు. ఆలయానికి తూర్పు వైపున ఉన్న 300 గజాల స్థలాన్ని కొందరు ఆక్రమించి ప్రహరిగోడ నిర్మించారని తెలిపారు. వైకుంఠ ఏకాదశి రోజున ఆలయానికి ఉత్తర వైపు నుంచి వైకుంఠ ద్వారం నుంచి భక్తులు స్వామిని దర్శించుకోవడం అనవాయితీగా వస్తుందని పేర్కొన్నారు. ఈదారి గుండా భక్తులు రావడానికి స్థలం లేదని పక్క భూమి యాజమానులు 5 అడుగుల స్థలం వదిలిపెడితే భక్తులుకు సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. అధికారులు విచారణ జరిపి ఆక్రమణకు గురైన ఆలయ స్థలాన్ని కాపాడి ఉత్తర ప్రవేశద్వారానికి స్థలం ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆలయ ధర్మకర్తలు గౌరీశంకర్‌తో పాటు శివకుమార్, నరేశ్, ప్రదీప్‌కుమార్ తదితరులు కలెక్టర్‌ను కోరారు.